
ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి

1 విశాఖపట్నం
జిల్లా వార్తలు
ఆదివారం 15 జూన్ 2025



రైల్వే జోన్ కొత్త జీఎం రాక

విశాఖపట్నం కేంద్రంగా పనిచేసే దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు జనరల్ మేనేజర్‌గా నియమితులైన సందీప్ మాధుర్ ఆకస్మికంగా నగరానికి వచ్చారు. గురువారం రాత్రి ఇక్కడకు వచ్చిన ఆయన ఈస్ట్ పాయింట్ కాలనీలోని రైల్వే గెస్ట్ హౌస్‌లో బస చేశారు. శుక్రవారం డీఆర్ఎం కార్యాలయానికి వెళ్లి అధికారులను పరిచయం చేసుకున్నారు.

- వార్త మెయిన్‌లో



సందీప్ మాధుర్

సీఎం రాక రేపు

- బీచ్‌రోడ్డులో యోగా దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలన
- అనంతరం అధికారులతో సమీక్ష
- మధ్యాహ్నం పీఎం పాలెం వైజాగ్ కన్వెన్షన్ సెంటర్‌లో కార్యకర్తల సమావేశం



విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 16వ తేదీన విశాఖ పర్యటనకు రానున్నారు. ఉదయం 10 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి 10.40 గంటలకు విశాఖ చేరుకుంటారు. పది నిమిషాలు ఎయిర్‌పోర్టులో గడిపిన తరువాత 10.50 గంటలకు బయలుదేరి ఆర్కే బీచ్ రోడ్డులోని కాళీమాత గుడి వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి పార్కు హోటల్ వరకూ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లు పరిశీలిస్తారు. అనంతరం 11.45 గంటలకు బయలుదేరి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి చేరుకుని యోగా దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించి, మధ్యాహ్నం 12.05 గంటలకు నోవాటెల్ హోటల్‌కు వెళతారు. 12.15 నుంచి 1.30 గంటల వరకు యోగా దినోత్సవంపై అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు నోవాటెల్ హోటల్‌లో బయలుదేరి 2.50 గంటలకు పీఎం పాలెంలోని వైజాగ్ కన్వెన్షన్ సెంటర్‌కు వెళ్లి పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు బయలుదేరి ఎయిర్‌పోర్టుకు చేరుకుని 5.35 గంటలకు ప్రత్యేక విమానంలో విజయవాడ వెళతారు.

స్టీల్‌ప్లాంటులో రెండో విడత వీఆర్ఎస్!

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ యజమాన్యం శనివారం రెండో విడత స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) పథకాన్ని ప్రకటించింది. ఈ ఏడాది జనవరి 11న తొలి విడత వీఆర్ఎస్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ... మిగతా 2వ పేజీలో

యోగాకు జన సమీకరణ

ప్రతి నియోజకవర్గం నుంచి 30 వేల నుంచి 50 వేల మంది...

- 21వ తేదీ తెల్లవారుజామున 5.30 గంటలకల్లా జనం కంపార్టుమెంట్లకు చేరుకునేలా ఏర్పాట్లు
- కూటమి నేతల నిర్ణయం
- రేపటి టీడీపీ కార్యకర్తల సమావేశానికి ఐదారు వేల మంది



ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో యోగా శిక్షణ

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఈనెల 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రతి నియోజకవర్గం నుంచి 30 వేల నుంచి 50 వేల మందిని సమీకరించాలని కూటమి శాసనసభ్యులు, ఇన్‌చార్జులు నిర్ణయించారు. శనివారం వీఎంఆర్‌డీఏలో చైర్మన్ ప్రణవ్‌గోపాల్ ఛాంబర్‌లో అంతా సమావేశమయ్యారు.

పార్కు హోటల్ నుంచి భీమిలి వరకూ ఏర్పాటుచేస్తున్న కంపార్టుమెంట్లు ఏఏ నియోజకవర్గాలకు కేటాయించేదీ అధికారులు ఇప్పటికే నిర్ణయించారు. దీనికి అనుగుణంగా ఆయా నియోజకవర్గాల నుంచి జనాలను కంపార్టుమెంట్లకు తరలించే బాధ్యత ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులకు అప్పగించారు. 21వ తేదీ ఉదయం 5.30 గంటలకల్లా జనం కంపార్టుమెంట్లకు చేరుకునేలా క్షేత్రస్థాయిలో నాయకులు పర్యవేక్షించాలని సూచించారు. ఇదిలా వుండగా యోగా దినోత్సవం నిర్వహణ ఏర్పాట్ల పరిశీలనకు 16వ తేదీన నగరానికి వస్తున్న సీఎం చంద్రబాబునాయుడు మధ్యాహ్నం మూడు గంటలకు పీఎంపాలెంలోని వైజాగ్ కన్వెన్షన్ సెంటర్‌లో కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి నాలుగైదు వేల మంది కార్యకర్తలు హాజరయ్యేలా చూడాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులు నిర్ణయించారు. సమావేశంలో రాష్ట్ర మారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య, సీనియర్ నేతలు బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పి.గణబాబు, విష్ణుకుమార్‌రాజు, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జీ, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, ఇతర నేతలు పాల్గొన్నారు.

బీచ్‌రోడ్డులో 268 కంపార్టుమెంట్లు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

- పర్యవేక్షణకు తహశీల్దార్లు, సూపర్‌వైజర్లు, వలంటీర్ల నియామకం
- నగరానికి రెండున్నర లక్షల మ్యాట్లు, టీషర్టులు
- ప్రధాన వేదిక ముందువరుసలో నేవీకి స్థానం
- 20న ఏయూలో 25 వేల మంది గిరిజన యువతతో సూర్యనమస్కారాలు
- కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్

విశాఖపట్నం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఈనెల 21వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకూ బీచ్ రోడ్డులో 268 కంపార్టుమెంట్‌లు ఏర్పాటుచేస్తున్నామని వెల్లడించారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రతి కంపార్టుమెంట్‌ను ఒక సూపర్‌వైజర్, ఇద్దరు వలంటీర్లతో కూడిన బృందం పర్యవేక్షిస్తోందన్నారు. ప్రతి ఐదు కిలో మీటర్లకు ఒక తహశీల్దారును నియమిస్తామన్నారు. ఇంకా కార్యక్రమ పర్యవేక్షణకు పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు రానున్నారని వివరించారు. యోగా దినోత్సవానికి సచివాలయ స్థాయి నుంచి జనాలను సమీకరిస్తున్నామన్నారు. ఉదయం 5.30 గంటలకల్లా కంపార్టుమెంట్లకు వచ్చేలా ఇప్పటినుంచీ చైతన్యపరుస్తున్నామని ... మిగతా 2వ పేజీలో

నీట్‌లో మెరిశారు

ఓపెన్ కేటగిరీలో 59, 64, 70, 116, 238 ర్యాంకులు

- 100 నుంచి 1000 వరకూ మరికొందరికి...
- ఇతర కేటగిరీలలో 17, 45, 172, 232 ర్యాంకులు



డి. సూర్యచరణ్ (59వ ర్యాంకు)



పి.అవినాష్ (64వ ర్యాంకు)



కె.నిధి (116వ ర్యాంకు)



టి.శ్రీనిధి (238వ ర్యాంకు)

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, ఇతర కోర్సుల్లో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించిన 'నీట్‌'లో విశాఖ విద్యార్థులు సత్తా చాటారు. ఓపెన్ కేటగిరీలో 59, 64, 70, 116, 238, ఇతర కేటగిరీలలో 17, 45, 172, 232 ర్యాంకులు సాధించారు. శనివారం వెల్లడించిన నీట్ ఫలితాల్లో పలువురు 1000లోపు ర్యాంకులు కైవసం ... మిగతా 2వ పేజీలో

నాన్నకు ప్రేమతో..!




- పిల్లల ఎదుగుదలలో కీలక పాత్ర తండ్రిదే
- అయినా వారి ప్రేమను పొందడంలో మాత్రం ఎప్పుడూ వెనుకే..
- తండ్రి త్యాగాన్ని, ప్రేమను గుర్తించి గౌరవించాల్సింది పిల్లలే

నేడు ఫాదర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): 'అమ్మ తొమ్మిది నెలలు మోస్తే...నాన్న పాతికేళ్లు మోస్తాడు. రెండూ సమానమే... అయినా నాన్న ఎందుకో వెనుకబడ్డాడు. ఇంట్లో జీతం తీసుకోకుండా అమ్మ... తన జీతం అంతా కుటుంబం కోసమే ఖర్చు పెడుతూ నాన్న... ఇద్దరూ సమానమే అయినా నాన్న ఎందుకో వెనుకబడ్డాడు. నాన్న ఇలా వెనుకబడిపోవడానికి కారణం ఆయన అందరికీ వెన్నుముక కావడమే. వెన్నుముక వెనుక ఉండబట్టే దన్నుగా నిలబడగలుగుతున్నాం. ఇదేనేమో నాన్న వెనుకబడిపోవడానికి కారణం'...

అంటూ తండ్రి గురించి ఓ ప్రముఖ రచయిత గొప్పగా చెప్పారు. నిజంగానే తండ్రి కష్టాన్ని, ప్రేమను చాలామంది పిల్లలు గుర్తించలేకపోతున్నారు. కుటుంబం కోసం, పిల్లల కోసం నిరంతరం శ్రమించే తండ్రి త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ వారి గౌరవార్థం ఏటా జూన్ మూడో ఆదివారం ఫాదర్స్ డేను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం... ... మిగతా 2వ పేజీలో

స్నేహితుల్లా ఉండేవాళ్లం..



మా నాన్న పేరు బలరామకృష్ణ. ముగ్గురు సంతానంలో నేను రెండో వాడిని. పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు ఆయన ఎంతో శ్రమించారు. చదువుల విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదు. ఏమి చేస్తామన్న ప్రోత్సహించేవాళ్లు. ఇది చేయాలి, అది చేయాలని ఎప్పుడూ చెప్పలేదు. మేము చేస్తామనే వాటిని పరిశీలించి, మంచి,చెడులు తెలుసుకుని చెప్పేవాళ్లు. గత నెల 16న ఆయన కన్నుమూశారు. చనిపోయేంత వరకూ కూడా మేము స్నేహితుల్లా ఉండేవాళ్లం. చిన్నప్పుడు కాస్త నాన్న అంటే భయం ఉండేది. ఇంటర్ స్థాయికి వచ్చేసరికి స్నేహితులుగా మారిపోయాం. ప్రతి చిన్న విషయాన్ని కూడా నాన్నతో షేర్ చేసుకునేవాళ్లం. ఉద్యోగ రీత్యా ఎక్కడ ఉన్నా ప్రతిరోజూ కొంత సమయం నాన్నతో మాట్లాడే ప్రయత్నం చేస్తూ వచ్చాను. పిల్లల ఔన్నత్యం కోసం అహర్నిశలూ శ్రమించే వ్యక్తి నాన్న మాత్రమే. అటువంటి నాన్నను ప్రేమగా చివరి వరకూ చూసుకోవడం మినహా ఆయనకు మరేమీ ఇవ్వలేం.

- జీపీ రాజశేఖర్, ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్

నాన్న క్రమశిక్షణ, నిబద్ధతే నాకు స్ఫూర్తి



మాది తమిళనాడులోని నమ్మక్కల్ జిల్లా గురుస్వామిపాల్యెం. నాన్న నాగమాణిక్యం, అమ్మ అలిమేలు. ఇద్దరూ ఎయిడెడ్ పాఠశాలల్లో పీజీటీలుగా పనిచేసేవారు. వారికి ఇద్దరు సంతానం. అక్క (డాక్టర్), నేను. అమ్మ, నాన్న ఇద్దరు టీచర్లు కావడంతో చదువుపై శ్రద్ధ ఎక్కువగా ఉండేది. నాన్న క్రమశిక్షణతో ఉండేవారు. నిబద్ధతగా ఆయన ఉండడంతోపాటు మమ్మల్ని అలాగే ఉండాలని చెప్పేవారు. ఏపనైనా కచ్చితంగా చేసినప్పుడే అనుకున్న లక్ష్యం సాధించగలమనేవారు. నాన్న పనిచేసే స్కూలు మా ఊరికి 60 కి.మీ. దూరంలో ఉండేది. ప్రతిరోజు ఇంటి నుంచి బస్టాండ్ వరకు సైకిల్‌పై వెళ్లి, అక్కడ నుంచి మూడు బస్సులు మారి మళ్లీ అక్కడ సైకిలు తీసుకుని స్కూలుకు వెళ్లేవారు. తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చేవారు. మాకోసం ఆయన అంత కష్టపడ్డారు. క్రమశిక్షణ, నిబద్ధత, అనుకున్న పని కచ్చితంగా చేయాలన్న నాన్న మాటలే నాకు స్ఫూర్తిగా నిలిచాయి. చెన్నైలో 2014లో సివిల్స్ మెయిన్స్ పరీక్ష రెండుపూటలా జరిగినప్పుడు నాన్న ఇంటి నుంచి క్యారియర్ తీసుకుని వచ్చారు. సివిల్స్ ఇంటర్వ్యూ సమయంలో నాకు తోడుగా ఢిల్లీ వచ్చారు. ఇంటర్వ్యూకు వెళ్లే సమయంలో భుజం తట్టి ధైర్యంగా వెళ్లు..విజయం తథ్యమని ఆశీర్వదించారు. సివిల్స్‌లో ఎంపికైన వెంటనే నాన్న, అమ్మకు ఫోన్ చేసినప్పుడు వారు వ్యక్తపరిచిన ఆనందం ఇప్పటికీ మరిచిపోలేను. ఆయన నుంచి నేర్చుకున్న క్రమశిక్షణ, కష్టపడేతత్వం ఉద్యోగ జీవితంలో దినచర్యగా మారాయి.

- ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, కలెక్టర్, విశాఖపట్నం

నాన్నే ఎప్పటికీ మా హీరో

మేము ఇద్దరు అన్నదమ్ములం. మా కోసం మా నాన్న చాలా త్యాగం చేశారు. ఆయన అనేక సౌకర్యాలు వదులుకొని మమ్మల్ని చదివించారు. నేను సివిల్స్ పాసై ఐఏఎస్ అధికారిగా ఈ రోజు ఇలా ఉన్నానంటే నాన్న ఇచ్చిన ప్రోత్సాహమే కారణం. ఆయనే ఎప్పటికీ మా హీరో.

- విశ్వనాథన్, వీఎంఆర్‌డీఏ కమిషనర్



తండ్రి, తమ్ముడితో విశ్వనాథన్

తప్పు ఉద్యోగులదేనట

ఏపీపీసీబీ చైర్మన్‌కు సాయి శ్రేయాస్ యాజమాన్యం వివరణ

నిబంధనలు పాటించకే ప్రమాదం

- ఫార్మా సిటీలోని కంపెనీ ప్రతినిధులతో అధికారుల సమావేశం
- ప్రతి ఒక్కరూ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశాలు
- సిబ్బంది భద్రత పూర్తిగా యాజమాన్యమే తీసుకోవాలని సూచన



వివిధ శాఖల అధికారులు, ఫార్మా కంపెనీల యాజమాన్యాలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఏపీపీసీబీ చైర్మన్ కృష్ణయ్య, సమావేశానికి హాజరైన అధికారులు.

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): సాయి శ్రేయాస్ ఫార్మా కంపెనీ యాజమాన్యం తప్పును సిబ్బంది పైకి నెట్టేసింది. రెండు రోజుల క్రితం అక్కడ విష వాయువులు విడుదలై ఇద్దరు సేఫ్టీ అధికారులు మరణించిన సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ కృష్ణయ్య శనివారం ఆ కంపెనీని సందర్శించారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ, స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)ను ఉద్యోగులు పాటించలేదని, మాస్కులు ధరించలేదని అందుకే వారు చనిపోయారని వివరించారు. తప్పును చనిపోయిన వారిపైకి నెట్టడాన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఎవరూ ఖండించకపోవడం గమనార్హం. సేఫ్టీ విభాగం అసిస్టెంట్ మేనేజర్ చంద్రశేఖర్‌కు ఆ సమయంలో డ్యూటీ లేకపోయినా ఇంటి నుంచి పిలిపించి వ్యర్థాలను శుద్ధి చేసే పని అప్పగించారు. ఇలా ఎందుకు చేయాల్సి వచ్చిందో యాజమాన్యం వివరించలేదు. ఇక సాయి శ్రేయాస్ కంపెనీ నుంచి తరచూ విష వాయువులు వెలువడుతున్నాయి. ఎదురుగా ఉన్న విమల ఫార్మా కంపెనీ ప్రతినిధులు ఇదే విషయమై సాయి శ్రేయాస్ యాజమాన్యంతో తరచూ గొడవ పడుతున్నారు. విష వాయువుల వల్ల తాము ఇబ్బంది పడుతున్నామని, వాటిని నిరోధించాలని డిమాండ్ చేస్తున్నారు. తనిఖీలకు వెళ్లిన అధికారులు ... మిగతా 2వ పేజీలో

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

- పోర్టు రోడ్డులో స్కిడ్ అయిన బైక్
- ఇరువురి పైనుంచి దూసుకువెళ్లిన వెనుకనున్న లారీ
- మృతులు... నేవీ ఆస్పత్రిలో వైద్యుడు, స్టాఫ్‌నర్సు

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): పోర్టు రోడ్డులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మృతుల్లో ఒకరు నేవీ ఆస్పత్రిలో వైద్యుడు కాగా, మరొకరు స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్నారు. షీలానగర్ నుంచి కాన్వెంట్ జంక్షన్‌కు వచ్చే మార్గంలో జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మహారాష్ట్రకు చెందిన సౌమ్యా ఆస్తి (24) నేవీ ఆస్పత్రిలో వైద్యునిగా, ఢిల్లీకి చెందిన మేఘా రావత్ (26) అదే ఆస్పత్రిలో స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్నారు. వారిద్దరూ శనివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో సింధియా నుంచి నగరంలోకి వచ్చేందుకు పల్సర్ బైక్‌పై బయలుదేరారు. పోర్టు రోడ్డులో ఎస్ఆర్ కంపెనీ దాటిన తర్వాత ముందు వెళుతున్న ఆయిల్ ట్యాంకర్‌తోపాటు ఆటోను ఓవర్‌టేక్ చేశారు. ఆ తర్వాత అప్పటికే చిన్నపాటి వర్షానికి రోడ్డు తడిచివుండడంతో బైక్ స్కిడ్ అయి కుడివైపు పడిపోయారు. అదే సమయంలో వచ్చిన ట్యాంకర్ వారిద్దరి పైనుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించినట్టు హార్బర్ సీఐ సింహాద్రినాయుడు తెలిపారు.



మేఘా రావత్ (ఫైల్)

రైళ్ల రీ షెడ్యూల్

- గంటలకొద్దీ ఆలస్యంగా నడిచిన బెంగళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్, హౌరా-ఎర్నాకులం

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వివిధ జోన్ల పరిధిలో అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో విశాఖపట్నం, దువ్వాడ మీదుగా వెళ్లే పలు రైళ్లను శనివారం రీషెడ్యూల్ చేశారు. దీంతో గంటలకొద్దీ ఆలస్యంగా నడిచాయి. బెంగళూరులో ఉదయం 10.35 గంటలకు బయలుదేరాల్సిన బెంగళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్ (12864) సాయంత్రం 5.30 గంటలకు, హౌరాలో మధ్యాహ్నం 2.45 గంటలకు బయలుదేరాల్సిన హౌరా-ఎర్నాకులం అంత్యోదయ ఎక్స్‌ప్రెస్ (22877) సాయంత్రం 4.30 గంటలకు, హౌరాలో మధ్యాహ్నం 12.30 గంటలకు బయలుదేరాల్సిన హౌరా-తిరుపతి హంసఫర్ ఎక్స్‌ప్రెస్ (20889) 2.30 గంటలకు, శ్రీకాకుళంలో మధ్యాహ్నం 2.15 గంటలకు బయలుదేరాల్సిన శ్రీకాకుళం-చర్లపల్లి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు (07026) సాయంత్రం 5.45 గంటలకు బయలుదేరాయి. రీ షెడ్యూల్‌పై అవగాహన లేని ప్రయాణికులు కొందరు నిర్ణీత సమయం ప్రకారం స్టేషన్‌కు చేరుకుని గంటల తరబడి ప్లాట్‌ఫామ్‌లపై నిరీక్షించాల్సి వచ్చింది.


ఆనందపురం మండలంలోని గిరిజాల గ్రామంలో యోగాంధ్రలో భాగంగా ఆసనాలు వేస్తున్న ఉపాధి కూలీలు


ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వివరిస్తున్న భీమిలి ఆర్డీఓ సంగీత్ మాథూర్


పద్మనాభంలో యోగాసనాలు వేస్తున్న మహిళలు

విశాఖ ఖ్యాతిని విశ్వ వ్యాప్తం చేద్దాం

- యోగాంధ్ర విజయవంతానికి అందరి సహకారం అవసరం
- ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

కొమ్మాది, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 21న జరిగే యోగాంధ్రలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసి, విశాఖ ఖ్యాతిని విశ్వ వ్యాప్తం చేయాలని కోరారు. అందరి సహకారంతోనే యోగాంధ్ర విజయవంతమవుతుందని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన యోగాంధ్ర ఏర్పాట్లపై పీఎంపాలెం వి.కన్వెన్షన్ హాల్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో విశాఖ పేరు నమోదు కానున్న నేపథ్యంలో యోగాంధ్ర నిర్వహణను సవాల్‌గా తీసుకోవాలన్నారు. హుద్‌హుద్ తుపాను తీవ్రత నుంచి విశాఖ ప్రజలు వేగంగా కోలుకున్న తీరు ప్రధాని మోదీని ఆశ్చర్యపరిచిందని, నగరవాసుల అంకితభావం, క్రమశిక్షణకు ముగ్ధుడైన ప్రధాని యోగాంధ్రకు విశాఖను ఎంపిక చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తరచూ సమీక్షలు చేస్తున్నారంటే కార్యక్రమం ప్రాధాన్యాన్ని గుర్తించాలని చెప్పారు. 15 కిలోమీటర్ల మేర భీమిలి బీచ్ వెంబడి కార్యక్రమం జరుగుతుందన్నారు. విశాఖ, విజయనగరం, అనకాపల్లి జిల్లాల నుంచి వచ్చే వాహనాలకు బోయిపాలెం, మారికవలస, ఎండాడ దగ్గర పార్కింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకుడు పంచకర్ల సందీప్, ఆర్డీఓ సంగీత్ మాథూర్, యూసీడీ పీడి సత్యవేణి, కె. జ్ఞానవేణి, హౌసింగ్ పీడి సత్తిబాబు భీమిలి నియోజకవర్గ టీడీపీ నాయకులు మొల్లి లక్ష్మణరావు, గురునాథ్, శ్రీనివాస్, అప్పలరాజు, గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం (రూరల్) : యోగాంధ్రలో భాగంగా నగరపాలెంలో యోగా సాధన చేశారు. గ్రామంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి, యువతకు, ఉద్యోగులకు శిక్షణ అందిస్తున్నారు. కార్యక్రమాన్ని ఈనెల 20 వరకూ నిర్వహిస్తామని గ్రామ సర్పంచ్ సంతోషికుమారి తెలిపారు.

సాగర్‌నగర్ : యోగాంధ్రపై అవగాహన కల్పిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో సాగర్‌నగర్‌లో ర్యాలీ నిర్వహించారు. నాయకుడు బి. దొరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి గిరి, తదితరులు పాల్గొన్నారు. అలాగే అంధ బాలికల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో బాలికలతో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు రవికిశోర్ , పాఠశాల ప్రిన్సిపాల్ విజయ పాల్గొన్నారు.

విశాలాక్షినగర్ : విశాలాక్షినగర్‌లో టీడీపీ నాయకుడు వెజెళ్ల సుబ్బరాజు, 9వ వార్డు అధ్యక్షుడు అక్కరబోయిన రాంబాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఉమ్మడి సుజాత, వెంకన్న, దబ్బి వెంకట్రావు, పెంటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలో 144 కేంద్రాల్లో శనివారం యోగా శిబిరాలు నిర్వహించినట్టు ఎంపీడీఓ డాక్టర్ జానకి తెలిపారు. 21న జరిగే ప్రపంచ యోగా దినోత్సవంలో పాల్గొనడానికి సన్నద్ధం చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ఒక్కో సచివాలయం పరిధిలో తొమ్మిది వేదికలను గుర్తిస్తూ 144 కేంద్రాల్లో కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు.

పద్మనాభం : మండలంలోని 16 సచివాలయాల పరిధిలో యోగా కార్యక్రమం నిర్వహించారు. సుమారు ఏడు వేల మంది పాల్గొని యోగా సాధన చేశారు.

భాగస్వాములు కావాలి : కలెక్టర్

విశాఖపట్నం : యోగా దినోత్సవంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పారిశ్రామిక సంస్థలు భాగస్వాములు కావాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. నగరంలోని కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. తమ సంస్థల తరపున ఎంతమంది, ఎక్కడ పాల్గొంటారనే సమాచారాన్ని అధికారులకు అందజేయాలని కోరారు. సాగరిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని, మరిన్ని వివరాలకు 0891-2942015, 40, 44, 55 ఫోన్ నెంబర్లను సంప్రతించాలని ఆయన సూచించారు.


స్వామివారి సన్నిధిలో భక్తుల రద్దీ

సింహగిరికి పోటెత్తిన భక్తులు

సింహాచలం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి భక్తులు శనివారం అధిక సంఖ్యలో పోటెత్తారు. సూర్యోదయానికి ముందే వందలాది మంది సింహగిరికి చేరుకున్నారు. తొలుత కొండదిగువ పుష్కరిణిలో స్నానాలు చేసి సమీపంలో ఉన్న భైరవ స్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి సింహగిరికి చేరుకుని అప్పన్నస్వామిని దర్శించుకున్నారు. భక్తులు అధికంగా రావడంతో మాడవీధుల్లో సందడి నెలకొంది. ప్రసాదాల విక్రయాల కేంద్రం, కేశఖండన శాల వద్ద, అన్నప్రసాద భవనం వద్ద రద్దీ కనిపించింది. కాగా అప్పన్న స్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో మేయర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు బీద రవిచంద్రయాదవ్, మంతెన సూర్యనారాయణ రాజు,మారీటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, సౌత్ కోస్టు రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ ఉన్నారు.

వారికి దేవస్థానం ఏఈఓలు నక్క ఆనంద కుమార్, పిళ్లా శ్రీనివాసరావు స్వాగతం పలికారు. కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న ప్రముఖుల గోత్రనామాలతో అంత రాలయంలో ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు పూజలు చేసి శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి దర్శనం తరువాత పండితులు వేదాశీస్సులను, అధికారులు స్వామివారి ఫొటో, ప్రసాదాలను అందజేశారు.

అర్ధరాత్రి వరకు ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి విశాఖ జిల్లా ప్రాతిపదికగా జిల్లా పరిషత్‌లో శనివారం (చివరి రోజు) చేపట్టిన ఎస్జీటీ కౌన్సెలింగ్ అర్ధరాత్రి దాటిన తరువాత ముగిసింది. ఉదయం సీనియార్టీ జాబితాలో 1601 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు వేగంగా సాగినా.. ఆ తరువాత పలు సాంకేతిక సమస్యలతో చాలాసేపు నిలిచిపోయింది.కౌన్సెలింగ్‌కు వచ్చిన ఉపాధ్యాయులు నిరీక్షించాల్సి వచ్చింది. ఆ తరువాత మళ్లీ కౌన్సెలింగ్ ప్రారంభించి, అర్ధరాత్రి వరకూ కొనసాగించారు. దీనివల్ల ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురయ్యారు.

పోలమాంబ అమ్మవారి హుండీ లెక్కింపు

తగరపువలస, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : సంగివలస వద్ద ఉన్న పోలమాంబ అమ్మవారి (కొత్త అమ్మవారు) ఆలయ హుండీ లెక్కింపు శనివారం నిర్వహించారు. హుండీ ద్వారా 7,13,746 లక్షల రూపాయలు లభించినట్టు దేవాలయ ఈఓ సురేష్‌బాబు తెలిపారు. ఈఏడాది మార్చి 25 నుంచి జూన్ 13వ తేదీ వరకు ఈ లెక్కింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సహాయ కమిషనర్ టి. అన్నపూర్ణ, గాయత్రి, కోరాడ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరునికి పూలంగి సేవ

మధురవాడ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఏడో వార్డు పరిధిలోని నగరంపాలెం రోడ్డులో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి శనివారం పూలంగి సేవ నిర్వహించారు. జేష్ఠ మాసంలో వచ్చిన తదియ సందర్భంగా స్వామివారిని, అమ్మవార్లను ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

గీతంలో రక్తదానం దినోత్సవం

ఎండాడ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకుని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. గీతం ఆసుపత్రి రక్తనిధి ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిమ్సర్ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ గీతాంజలి, బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి డాక్టర్ అంజు చౌదరి, జిమ్సర్ అక్రిడిటేషన్ కో-ఆర్డినేటర్ భోగవల్లి కృష్ణ కార్తీక్, సూరింటెండెంట్ డాక్టర్ నరసింహారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రమణరావు పాల్గొన్నారు.

భీమిలి ఎంపీడీఓగా నరసింహారావు

భీమునిపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ఎంపీడీఓగా కేవీ నరసింహారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన అనకాపల్లి నుంచి ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన హనుమంతరావును చింతపల్లికి బదిలీ చేశారు.

జేసీ వాకర్స్ అధ్యక్షుడిగా జనార్దనరావు

భీమునిపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : జమ్మిచెరువు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది ఎన్. జనార్దనరావు ఎన్నికయ్యారు. శనివారం జేసీ ఉద్యానవనంలో క్లబ్ ఎన్నికలు జరిగాయి.

సింహగిరి వర్తక సంఘం నూతన కార్యవర్గం

సింహాచలం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : సింహగిరి వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక 98వ వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహం నేతృత్వంలో శనివారం ఏకగ్రీవంగా జరిగింది. నూతన అధ్యక్షుడిగా ముగ్గు కిరణ్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సానబోయి పైడిరాజు, పండూరి మురళీ, దాసరి పైడిరాజు, దొంతల శంకర్, ఆనందరావు సత్తిబాబు, కొసరు సుజాత, బోద సూరిబాబు, సోర్నపూడి చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

భవనం పైనుంచి జారి పడి వ్యక్తి మృతి

తగరపువలస, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : సంగివలసలోని కేబీఆర్ అపార్టుమెంటు మూడవ అంతస్తు నుంచి ప్రమాద వశాత్తు జారి పడి వ్యక్తి మృతి చెందాడు. భీమిలి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సన్యాసి వెంకటరావు (53) భార్య సుగుణతో కలిసి కేబీఆర్ అపార్టుమెంటు మూడవ అంతస్తులో నివాసం ఉంటున్నాడు. శనివారం సాయంత్రం తన నివాసం వద్ద గోడ పక్కన నిల్చుని ఉండగా ఒక్కసారిగా కళ్లు తిరిగి కిందకు జారిపడిపోయాడు. తలకు తీవ్ర గాయం కావడంతో మృతి చెందాడు. అతనికి ఇద్దరు కుమార్తెలు కాగా పెద్ద కుమార్తె వివాహం జరిగి ఏలూరులో ఉండగా, రెండవ కుమార్తె అల్లుడుతో కలిసి సంగివలసలో ఉంటున్నారు. మృతుడి భార్య సుగుణ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ నూకరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేటకు మత్స్యకారులు సన్నద్ధం

భీమునిపట్నం (రూరల్), జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తీర ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు సిద్ధమయ్యారు.రెండు నెలల వేట విరామం శనివారంతో పూర్తి కావడంతో తీరంలో ఉన్న పడవలను సముద్రంలోకి తీసుకువెళ్లి, అక్కడ లంగరు వేసే పనులను ప్రారంభించారు. కొంతమంది శనివారం రాత్రే వేటకు బయలుదేరగా, మరికొంతమంది ఆదివారం నుంచి వేట వెళ్లనున్నారు.

గోడ కూలిన ఘటనపై మరో ఇద్దరికి నోటీసులు

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : సింహగిరిపై గోడ కూలి ఏడుగురు మరణించిన ఘటనలో పోలీసులు మరో ఇద్దరికి నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో ప్రభుత్వం దేవస్థానం ఈఓతో సహా నలుగురు ఇంజనీర్లను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. దేవస్థానం ఈఈ, పర్యాటక శాఖ ఈఈలపై గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశారు. వారు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నిస్తూ తప్పించుకొని తిరుగుతున్నారు. తాజాగా కనక మహాలక్ష్మి దేవస్థానంలో ఈఈగా పనిచేస్తున్న సీహెచ్ రమణ, డీఈ నాగేశ్వరరావుకు కూడా ఈ కేసులో పోలీసులు నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. వారు ఆ రోజు కొండపై విధుల్లో ఉన్నారు. తాజాగా గోపాలపట్నం పోలీసులు సింహగిరికి వచ్చి పలువురు సిబ్బందితో మాట్లాడి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేసుకున్నారు.

17న కార్మిక పెన్షనర్ల ప్రాంతీయ సదస్సు

తగరపువలస, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : కర్మాగారాల్లో పని చేసి పదవీ విరమణ చేసిన కార్మికుల పింఛన్ పెంపుదల కోసం ఈనెల 17న నగరంలోని ఎన్ఏడీ జంక్షన్‌లో ప్రాంతీయ సదస్సు నిర్వహించనున్నట్టు కార్మిక పింఛన్‌దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె. రాంబాబు తెలిపారు. శనివారం చిట్టివలసలోని కార్మిక సంక్షేమ భవన్‌లో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని ప్రాంతాల నుంచి పింఛన్‌దారులు సదస్సుకు హాజరుకావాలని కోరారు. చిట్టివలస కార్మిక పింఛన్‌దారుల సంఘం అధ్యక్షుడు కె. బాబూజీ మాట్లాడుతూ ప్రభుత్వం సాధారణ పింఛన్ రూ. 4 వేలు ఇస్తుండగా, కార్మికులకు కనీసం రూ. 1000 పింఛన్ కూడా రావడం తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక పింఛన్ కనీసం రూ. 7,500 చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు ఎస్. అప్పారావు, ఎం. అప్పలరాజు, జూట్‌మిల్లు పింఛన్‌దారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు

అన్నవరంలో భూసేకరణ అడ్డగింపు

భీమునిపట్నం (రూరల్), జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అన్నవరం గ్రామంలో అధికారులు చేపట్టిన భూసేకరణను సాగుదారులు అడ్డుకున్నారు. తహసీల్దార్ రామారావు, రెవెన్యూ సిబ్బంది, పోలీసుల సహకారంతో భూముల స్వాధీనానికి శనివారం ప్రయత్నించారు. ప్రభుత్వ అవసరాలకు భూమి తీసుకుంటున్నామని అధికారులు చెప్పినప్పటికీ సాగుదారులు వినలేదు.అన్నవరం సముద్ర తీర ప్రాంతంలో అల్లిపల్లి ఎల్లాజీ, సత్యవతి, పేర్ల ధనలక్ష్మి, కుంచం సంధ్యారాణి, సీరం త్రివేణి పేరుతో 101.1 సర్వే నంబరులో 19 ఎకరాలను సాగు చేస్తున్నారు. దీన్ని వారి పేరుతో రెవెన్యూ రికార్డుల్లో అధికారులు గతంలో ఆన్‌లైన్ చేశారు. భూమి రికార్డులను టెన్‌వన్ అడంగళ్‌లో కూడా నమోదు చేశారు. ఏన్నో ఏళ్లుగా తాము భూములను సాగు చేస్తున్నామని, ఇప్పుడు ఖాళీ చేయమనడం సరికాదని రైతులు అంటున్నారు. 45 ఏళ్లుగా వారు ప్రభుత్వానికి చెల్లిస్తున్న స్థల పన్నుల రశీదులు అధికారులకు చూపించారు. దీంతో అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు.

నీట్ ఫలితాల్లో ఎసెంట్ విజయకేతనం


211వ ర్యాంకు సాధించిన తులసీ భార్గవ్‌రామ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందిస్తున్న డైరెక్టర్ మురళీకృష్ణ

డాబాగార్డెన్స్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : నీట్ ఫలితాలు ఎసెంట్ విశిష్టతకు నిదర్శనంగా నిలిచాయని డైరెక్టర్ ఎంవీఆర్ మురళీకృష్ణ తెలిపారు. ఫలితాల్లో మర్రపు తులసీ భార్గవ్ రామ్ కేటగిరీ 55వ ర్యాంకు, ఓపెన్ కేటగిరీలో 211వ ర్యాంక్ సాధించారని తెలిపారు. ఎస్. ఇంద్రావతి 402, కాండ్రేగుల అనూష 905, పి.విల్సాన్ 1582, సీహెచ్. దామోదరరావు 1742, చౌదరి ప్రేమ్‌కుమార్ 1782, డి.హన్సిక 2171, ఎం. ప్రవల్లిక 2742, వెంకటసాయికృష్ణ 2956 ర్యాంకులు వచ్చాయన్నారు. ఆలిండియా ర్యాంకులతో ఎసెంట్ విద్యార్థులు అన్ని కేటగిరీలలో ఫలితాలు సాధించారన్నారు.మొదటి బ్యాచ్‌లోని అతి తక్కువ మంది విద్యార్థుల నుంచి ఎక్కువ ర్యాంకులు సాధించగలరని నిరూపించామన్నారు. ఒకే ఒక్క క్యాంపస్ నుంచి నీట్‌లో 100 మంది మంచి ర్యాంకులు సాధించారన్నారు. దీనికి వెనుక తమ డైరెక్టర్లు, అధ్యాపక బృందం కృషి, పట్టుదల ఉన్నాయన్నారు. ప్రతీ విద్యార్థిలో ప్రతిభను వెలికితీసి ఇటువంటి అద్భుత విజయాలు సాధించడం ఎసెంట్‌కు ఆనవాయితీగా మారిందన్నారు.

శ్రీవిశ్వ విద్యార్థుల విజయభేరి


ప్రతిభ చూపిన విద్యార్థులతో అధ్యాపకులు

సీతంపేట,జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : నీట్ ఫలితాల్లో శ్రీవిశ్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించారు. వివిధ కేటగిరీలలో గుంటుకు గురుచరణ్ 207వ ర్యాంకు,జామి గిరిజ 425, డి.అజయ్ 1,865, ఎ.లక్ష్మీరాజు 2,228, ఎస్.హర్షవర్ధన్ 2,856, డి.వివేక్ 3,260, టి. కావ్య ప్రవల్లిక 5,180వ ర్యాంకు సాధించారు. వెయ్యిలోపు ర్యాంకు ఇద్దరు, అయిదు వేల లోపు 8 మంది, పది వేల లోపు 16 మంది ఘనత సాధించారు. దాదాపు 131 మంది విద్యార్థులు నీట్‌లో సీటు పొందే ర్యాంకులు తెచ్చుకున్నట్లు కళాశాల డైరెక్టర్ పి.సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీవిశ్వ విద్యా సంస్థల ఛైర్మన్ కె. ధర్మరాజు పాల్గొని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బందిని అభినందించారు.

21 నుంచి పాలీసెట్ కౌన్సెలింగ్

- ప్రభుత్వ కెమికల్, పాలిటెక్నిక్ కళాశాలల్లో నిర్వహణ
- 25 నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం
- జూలై 3న సీట్లు కేటాయింపు

కంచరపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : పాలీసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన నగరంలో గల ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లోని హెల్ప్‌లైన్ కేంద్రాల వద్ద నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్టు రెండు కళాశాలల ప్రిన్సిపాళ్లు కేవీ రమణ, .కె. నారాయణరావు వెల్లడించారు. కౌన్సెలింగ్ ప్రక్రియ షెడ్యూల్‌ను సాంకేతిక శాఖ విడుదల చేయడంతో అధికారులు ధ్రువపత్రాల పరిశీలనకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ నెల 21న కౌన్సెలింగ్ ప్రారంభించి 28 వరకు ధ్రువపత్రాలను పరిశీలిస్తారు. ఏయే ర్యాంకుల వారు ఎక్కడికి హాజరుకావాలి, ఏయే పత్రాలు తీసుకురావాలన్నది తెలిపారు.

తేది	కెమికల్ కళాశాల	ప్రభుత్వ పాలిటెక్నిక్
జూన్ 21	మొదటి ర్యాంకు-7500	7501-15000
జూన్ 22	15001-23500	23501-32000
జూన్ 23	32001-41000	41001-50000
జూన్ 24	50001-59000	59001-68000
జూన్ 25	68001-77000	77001-86000
జూన్ 26	86001-95000	95001-104000
జూన్ 27	104001-112000	112001-120000
జూన్ 28	120001-127000	127001-లాస్ట్ ర్యాంకు

ఫీజు వివరాలు, తీసుకురావాల్సిన పత్రాలు

కౌన్సెలింగ్‌కు హాజరయ్యే వారు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి. ఓసీ/బీసీలు రూ.700, ఎస్సీ/ఎస్టీలు రూ.250 చెల్లించాలి. కౌన్సెలింగ్‌కు ఒక రోజు ముందు చెల్లించవచ్చు. హాల్ టిక్కెట్, ర్యాంకు కార్డు, పదో తరగతి మార్కుల జాబితా, 4 నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, టీసీ, కుల, నివాస, ఆదాయ ధ్రువపత్రాలు తీసుకురావాలి.

విజయవాడలో ప్రత్యేక కేటగిరీ అభ్యర్థులకు..

ప్రత్యేక కేటగిరీ అభ్యర్థులు, దివ్యాంగులు, ఎన్‌సీసీ, క్యాప్, ఆంగ్లో ఇండియన్స్, స్పోర్ట్స్ & గైడ్స్ అభ్యర్థులకు నిర్దేశిత ర్యాంకులు, తేదీల ప్రకారం విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మాత్రమే ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుంది.

వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి..

ధ్రువపత్రాల పరిశీలన చేయించుకున్న అభ్యర్థులు మొదటి ర్యాంకు నుంచి 50 వేలు ర్యాంకు వరకు ఈనెల 25, 26 తేదీల్లోను వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. 27, 28 తేదీల్లో 50001 నుంచి 90 వేలు ర్యాంకు వరకు గల అభ్యర్థులు, 29, 30 తేదీల్లో 90001 నుంచి చివరి ర్యాంకు వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. జూలై ఒకటో తేదీన ఆప్షన్లలో మార్పులు/చేర్పులు చేసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. జూలై 3న సీట్లు కేటాయిస్తారు.

నీట్‌లో మెరిశారు

... 1వ పేజీ తరువాయి

చేసుకున్నారు. ఓపెన్ కేటగిరీలో డి.సూర్యచరణ్‌కు 59వ ర్యాంకు, పి.అవినాష్ 64, ఎర్రా సమీర్ కుమార్ 70, కె.నిధి 116, జి.గురుచరణ్ 207, టి.శ్రీనిధి 238, డి.జాహ్నవి 358, జామి గిరిజ 425, ఎం.జయదీప్ 672వ ర్యాంకు, జి.లక్ష్మీచరణ్ 875వ ర్యాంకు సాధించారు. వివిధ కేటగిరీల్లో చూస్తే 402, 905, 1582, 1742, 1782, 2190, 2742, 2956 ర్యాంకులు లభించాయి. నగరంలో శ్రీచైతన్య, నారాయణ, శ్రీవిశ్వ, అసెంట్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారు. ఓపెన్ కేటగిరీలో 1000లోపు ర్యాంకర్లకు ఎయిమ్స్, ఇతర ప్రముఖ వైద్య కళాశాలల్లో సీట్లు లభించనున్నాయి.

చిన్నతనం నుంచి డాక్టర్ కావాలని కోరిక

పాయకరావుపేట : చిన్నతనం నుంచి డాక్టర్ కావాలనే కోరిక ఉండేదని 59వ ర్యాంకు సాధించిన దేశిన సూర్యచరణ్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపాడు. కాకినాడ జిల్లా బెండపూడి గ్రామం తమ స్వస్థలమని, తండ్రి ప్రసాద్ రైతు, తల్లి వాణి గృహిణి అని తెలిపాడు. అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం కొరుప్రోలులో గల అమ్మమ్మ ఇంట్లో ఉండి ఒకటి నుంచి 4వ తరగతి వరకు గాంధీ మోడల్ స్కూల్లోనూ, అనంతరం తల్లిదండ్రులు పాయకరావుపేట వచ్చేయడంతో 5 నుంచి 10వ తరగతి వరకూ శ్రీప్రకాష్ విద్యా సంస్థల్లో చదువుకున్నానన్నాడు. ఇంటర్ విశాఖలోని నారాయణలో చదివానని, ఢిల్లీ ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్‌లో చేరడం తన లక్ష్యమన్నాడు. న్యూరాలజిస్టు కావాలనుందన్నాడు.

బీచ్‌రోడ్డులో 268 కంపార్టుమెంట్లు

... 1వ పేజీ తరువాయి

వివరించారు. కేంద్రం నుంచి సుమారు రెండున్నర లక్షల మ్యాట్లు, టీషర్టులు నగరానికి చేరుకున్నాయని, వాటిని ఏయూలో భద్రపరిచామని కలెక్టర్ తెలిపారు. మిగిలినవి త్వరలో రానున్నాయన్నారు. ఈనెల 20వ తేదీ ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో 25 వేల మంది గిరిజన యువతతో సూర్యనమస్కారాలు నిర్వహించనున్నట్టు వివరించారు. ఇది కూడా ఒక రికార్డుగా నమోదుకానున్నదన్నారు. వారంతా 21వ తేదీ ఉదయం ఏయూలో యోగా ప్రదర్శనలో పాల్గొంటారన్నారు. యోగా దినోత్సవంలో ప్రధాన వేదిక ఆర్కే బీచ్‌రోడ్డులో ఏర్పాటుచేస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, ఇతర ప్రముఖులు ఆశీనులయ్యే ప్రధాన వేదిక ముందు వరుసలో నేవీకి చెందిన అధికారులు, ఇతర సిబ్బంది ఉంటారని వివరించారు.

నిబంధనలు పాటించకే ప్రమాదం

... 1వ పేజీ తరువాయి

ఇవేవీ ప్రశ్నించకపోవడం గమనార్హం.

ఫార్మా ప్రతినిధులతో సమావేశం

ప్రమాద స్థలం పరిశీలన పూర్తయిన తరువాత ఏపీపీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య రాంకీ ఫార్మాసిటీలో కంపెనీల ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫార్మా కంపెనీలలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని, చాలామంది మరణిస్తున్నారని, వీటిని నిరోధించడానికి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి కంపెనీ తరచూ సేఫ్టీ ఆడిట్, మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. ఉద్యోగులకు భద్రత నియమాలు, ప్రాసెసింగ్ దశలో వ్యవహరించే తీరుపై నిరంతర శిక్షణ ఇవ్వాలన్నారు. అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పర్సనల్ ప్రొటెక్టివ్ కిట్లు ధరించేలా చూడాలన్నారు. సిబ్బంది భద్రత పూర్తిగా యాజమాన్యమే తీసుకోవాలన్నారు. ప్రమాదకరమైన ఉత్పత్తుల తయారీ నైపుణ్యం కలిగిన వారి పర్యవేక్షణలోనే జరగాలన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించేందుకు నిరంతరం విజిలెన్స్ విభాగం పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ప్రసాదరావు, ఫ్యాక్టరీస్ జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శివశంకరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంటులో రెండో విడత వీఆర్ఎస్!

... 1వ పేజీ తరువాయి

ప్రస్తుతం ప్లాంటులో ఉన్న పర్మనెంట్ ఉద్యోగులను మరింత తగ్గించేందుకుగాను మార్గదర్శకాలను విడుదల చేసింది. అధికారులకు, కార్మికులకూ ఈ పథకం వరిస్తుంది. సంస్థలో 15 ఏళ్ల సర్వీసును పూర్తి చేసుకుని, 45 ఏళ్లు దాటినవారు ఇందుకు అర్హులుగా పేర్కొంది. గుజరాత్ మోడల్ ప్రకారం సంస్థలో ఇప్పటికే పూర్తిచేసుకున్న సర్వీసుకు ఏడాదికి 35 రోజుల వేతనం (బేసిక్ ప్లస్ డీఏ), మిగిలి ఉన్న సర్వీసుకు ఏడాదికి 25 రోజుల వేతనాన్ని చెల్లించనున్నారు. పదవీ విరమణ సమయంలో చెల్లించే పీఎఫ్, గ్రాట్యుటీ, ఈఎల్ ఎన్‌క్యాష్‌మెంట్, పోస్టు మెడికల్, హోమ్ టౌన్ ట్రావెలింగ్ అలవెన్స్ వంటివి చెల్లిస్తారు. కాగా చార్టర్డ్ అకౌంటెంట్స్ కంపెనీ సెక్రటరీలు, మెడికల్ స్పెషలిస్టు, బాయిలర్ ఆపరేటర్స్, మైనింగ్ ఇంజనీర్లు ఈ పథకానికి అర్హులు కారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఈపీఎస్ఎస్ పోర్టల్‌లో పొందుపరిచారు. ఆసక్తి గలవారు జూలై 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే ఉపసంహరణకు జూలై 18వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు.

నాన్నకు ప్రేమతో...

... 1వ పేజీ తరువాయి

తొలిసారి 1910లో ఫాదర్స్ డేను నిర్వహించారు. అమెరికాకు చెందిన సోనోరా స్మార్ట్ డాడ్ అనే మహిళ తన తండ్రి గౌరవార్థం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం వందకుపైగా దేశాల్లో ఫాదర్స్ డే వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేకమైన రోజున పిల్లలు తమ తండ్రితో ఎక్కువ సమయం గడపడం, విలువైన బహుమతులను అందించడం ద్వారా వారిని ఆనందంగా ఉంచే ప్రయత్నం చేస్తుంటారు.

తండ్రి త్యాగాన్ని గుర్తించాలి

పిల్లల శ్రేయస్సు కోసం నిరంతరం తండ్రి ఎంతగానో పరితపిస్తుంటాడు. శ్రమిస్తుంటాడు. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్ర ఎంతో ఉంటుంది. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి. తండ్రికి గౌరవాన్ని ఇవ్వడంతో పాటు వారి త్యాగాలను గుర్తించాలి.

ఇలా చేయండి..

ప్రతిరోజూ ఎంతో కొంత సమయం తండ్రితో గడిపేందుకు యత్నించాలి. దూరంగా ఉంటే వారితో రోజుకు ఒకసారైనా ఫోన్‌లో మాట్లాడాలి. ఆరోగ్యం గురించి వాకబు చేయాలి. హెల్త్ బీమా వంటివి తీసుకుని వారి ఆరోగ్యానికి రక్షణ కవచాన్ని ఏర్పాటుచేయాలి. ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి. చివరి దశలో కంటికి రెప్పలా చూసుకుంటూ ముందుకుసాగాలి.

రేపటి నుంచి అఖిలపక్ష కార్మిక సంఘాల నిరసన

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు జిల్లాలో అఖిలపక్ష కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమాలను చేపడతాయని జేఏసీ ఛైర్మన్ జగ్గునాయుడు తెలిపారు. సీఐయూటీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న ప్రధాని మోదీ విశాఖ వస్తున్నారని, స్టీల్‌ప్లాంటును విక్రయించబోమని ఆయన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ తాము నిరసనలు చేపడుతున్నామన్నారు.

సినిమా గైడ్

- **డ్రాగన్ 3డి** : జగదాంబ
- **బల్లెరినా** : రమాదేవి
- **గేంబ్లర్స్** : శారద
- **థగ్ లైఫ్** : మెలోడి, సంగం, కామేశ్వరి, శ్రీరామా, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం) అరుణ (పెదగంట్యాడ)
- **భైరవం**: శ్రీకన్య, శరత్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక)
- **సింగిల్** : గోకుల్, మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **శుభం**: శ్రీకన్య, కిన్నెర, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), గణేష్ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 24, వంకాయలు (తెలుపు) 32, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 18, పచ్చిమిర్చి, కాకరకాయలు 34, బీరకాయలు 32, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 36, క్యాబేజి 18, క్యారెట్ 40 దొండకాయలు 20, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 54, అల్లం (పాతది)52, బరబాటి 30, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 70, బద్దచిక్కుడు 50,దోస కాయలు 16, వె ల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 80, కీరదోస 30, కాప్సికమ్ 68, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 30, కంద 56, దేముడు చిక్కుడు 56, గోరు చిక్కుడు 38, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4 , చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 18, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు (బ్యాగ్)	
రైతు ధర	83
లైవ్ ధర	103
విత్ స్కిన్	176
స్కిన్‌లెస్	186

యోగాంధ్ర కోసం ముమ్మర సాధన

మద్దిలపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 21న యోగాంధ్ర కార్యక్రమానికి సన్నద్ధ ప్రక్రియలో భాగంగా శివాజీపార్కులో శనివారం టీడీపీ జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో రిహార్సల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షణ తరగతులు పూర్తి చేసిన శిక్షకులు పాల్గొని సచివాలయాల సిబ్బంది, ఆర్పీలు, డ్వాక్రా మహిళలకు యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. అలాగే ఈ నెల 21న బీచ్‌రోడ్డులో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో ఎటువంటి ఆసనాలు వేయాల్సి ఉంటుందో నేర్పించారు. ఈ సందర్భంగా బొట్టా వెంకటరమణ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠాత్మకంగా తీసుకున్న యోగాంధ్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యోగా అనేది మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అందుకే ప్రతీ ఒక్కరు యోగా చేయాలన్నారు.



యోగాసనాలు సాధన చేస్తున్న దృశ్యం

కార్యక్రమంలో యోగా శిక్షకులు లక్ష్మి, భవానీ, టీడీపీ నాయకులు ఒమ్మి అప్పారావు, రవీంద్ర, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్సులో యోగాంధ్ర రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్‌ల ఏర్పాటు



యోగాంధ్ర రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్‌ను ప్రారంభించిన ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు

ద్వారకా బస్‌స్టేషన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ ద్వారకా కాంప్లెక్సులో పదిచోట్ల యోగాంధ్ర రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేశారు. ప్రయాణికుల ఇన్ గేట్, అవుట్ గేట్, టికెట్ల కౌంటర్, రిజర్వేషన్ కౌంటర్ల వద్ద, ప్రయాణికులు వేచివుండే కారిడార్, భోజన హోటల్ గేటు వద్ద, ఆర్-కార్యాలయం, లాజిస్టిక్స్ ప్రధాన కార్యాలయం, పార్శిల్ డెలివరీ గొడౌన్, స్టాల్స్, తదితర చోట్ల వీటిని ఏర్పాటు చేశారు. శనివారం వీటిని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు ప్రారంభించారు. యోగాంధ్రలో పాల్గొనే వారు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేశారు. ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉండే ఉండే ద్వారకా కాంప్లెక్సులో క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయడం వల్ల ఎక్కువ మంది రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంటుందని వీటిని ఏర్పాటు చేసినట్టు రీజనల్ మేనేజర్ తెలిపారు. అలాగే మద్దిలపాలెం, వాల్తేరు, విశాఖపట్నం, గాజువాక, సింహాచలం, స్టీల్ సిటీ, మధురవాడ డిపోలతో పాటు ఎంవీపీ కాలనీ కాంప్లెక్సులోనూ క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి క్యూఆర్ కోడ్ వద్ద ఒక ఉద్యోగిని ఏర్పాటు చేసి ఎలా రిజిస్ట్రేషన్ చేయాలో ప్రయాణికులకు వివరిస్తున్నామ న్నారు. కార్యక్రమంలో ద్వారకా బస్‌స్టేషన్ మేనేజర్ పీబీఎంకే రాజు, పలువురు అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

నీట్ ఫలితాల్లో నారాయణ ప్రభంజనం



ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న డీజీఎం డి.హనుమంతరావు

సిరిపురం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : నీట్-2025 ఫలితాల్లో విశాఖపట్నం నారాయణ విద్యార్థులు మరోసారి విజయకేతనం ఎగురవేసినట్టు సంస్థ డీజీఎం డి.హనుమంతరావు తెలిపారు. గడిచిన 22 ఏళ్లగా విశాఖపట్నంలో ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేసిన నారాయణ అదే పంథాను కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా అత్యుత్తమ ఫలితాలను సాధించడం ఆనందంగా ఉందన్నారు. నీట్-2025 ఆలిండియా ఫలితాలకు సంబంధించి వివిధ కేటగిరిల్లో విశాఖపట్నం నారాయణ విద్యార్థులు 17, 45, 232, 294, 532, 585, 979, 996 తదితర ర్యాంకులతో పాటు ఓపెన్ కేటగిరిలో 100లోపు రెండు ర్యాంకులు సాధించారన్నారు. దేశిన సూర్యచరణ్ 59వ ర్యాంకు, యర్రా సమీర్‌కుమార్ 70వ ర్యాంకు వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారన్నారు.ఈ ర్యాంకులు సాధించడం వెనుక అధ్యాపకుల కృషి ఎంతో ఉందన్నారు. విద్యార్థుల మనస్తత్వాన్ని అర్థం చేసుకొని దానికి అనుగుణంగా బోధిస్తూ వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ వారిలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంపొందించడం ద్వారా ఇన్ని విజయాలు సాధించగలిగామని తెలిపారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు డీజీఎండి.హనుమంతరావు, డీన్స్ ప్రిన్సిపాల్స్ అభినందించారు.

అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాలు



మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, పాల్గొన్న కార్పొరేటర్ మంగవేణి, టీడీపీ యువనేత ప్రతాపరుద్ర తదితరులు

ఎంవీపీ కాలనీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : తూర్పు నియోజకవర్గం పరిధిలో అనారోగ్యంతో వైద్యం చేయించుకుంటున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం లభించింది. ఎంవీపీ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు బాధితులకు చెక్కులను అందజేశారు. పదో వార్డుకు చెందిన చందక అప్పల నరసయ్యకు రూ.75 వేలు, జి.సంతోష్‌కు రూ.90,951లు, కె.ప్రకాష్‌కు రూ. 50 వేలు మంజూరయ్యాయి. కార్యక్రమంలో 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి, గేదెల లావణ్య, టీడీపీ నాయకులు వెలగపూడి ప్రతాప్‌రుద్ర, రాజశేఖర్, బొట్టు వెంకటరమణ, నక్క కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారి



గోతులమయంగా రహదారి

మద్దిలపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 22వ వార్డు శివాజీపాలెంలోని అనుభవ్ టాలెంట్ స్కూల్ రోడ్డు అధ్వానంగా తయారైంది. ఇక్కడ ఆరు నెలల కిందట అండర్ డ్రైనేజీ పైపులైన్ పనులు చేపట్టారు. రహదారిని తవ్వి పైపులైనులు వేసిన తర్వాత గోతులను మాత్రం అలాగే వదిలేశారు. పైపులైన్ల వేసిన రహదారిని సిమెంట్‌తో మరమ్మతులు చేయాల్సి ఉంది. కానీ కాంట్రాక్టర్ మట్టితో గోతులను పూడ్చేశారు. దీంతో రహదారి గోతులమయమై స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. వాహన రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చిట్స్ వాయిదాలు చెల్లించని ఖాతాదారుపై ఫిర్యాదు

ఎంవీపీ కాలనీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : చిట్ పాడుకుని నెలసరి సొమ్ము చెల్లించని మహిళపై చిట్స్ నిర్వాహకురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఏఎస్ఐ ఆదిరాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆదర్శనగర్‌లో నివాసం ఉంటున్న కోన పద్మ 20 మంది సభ్యులతో చిట్స్ నిర్వహిస్తోంది. రూ.మూడు లక్షల విలువైన మూడు చిట్స్ కోసం కేరపల్లి జ్యోతి సభ్యురాలిగా చేరింది. కొద్ది నెలల్లోనే మూడు చిట్స్‌ను పాడిన జ్యోతి సొమ్ము తీసుకొంది. అయితే వాయిదాలు చెల్లించకపోవడంతో అడిగితే.. జ్యోతి, ఆమె కుమారుడు పవన్ తమతో గొడవ పడుతున్నారని, తనను మోసం చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

నీట్ ఫలితాల్లో శ్రీచైతన్య హవా

మద్దిలపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : నీట్-2005 ఫలితాల్లో శ్రీచైతన్య ఉత్తరాంధ్ర విద్యార్థులు తమ హవా కొనసాగించారు. జాతీయస్థాయిలో అత్యున్నత ర్యాంకులు సాధించి సత్తాచాటారు. జాతీయస్థాయి ఓపెన్ కేటగిరిలో పి.అవినాష్ 64వ ర్యాంకు, కె.నిధి 116, టి.శ్రీనిధి 238, డి.జాహ్నవి 358, ఎం.జయదీప్ 672, జి.లక్ష్మీచరణ్ 875వ ర్యాంకులు సాధించారు. విశాఖపట్నం శ్రీచైతన్య మెడికల్ అకాడమీకి చెందిన 368 మందికి పైగా విద్యార్థులు మెడికల్‌సీట్లు పొందగలిగే ర్యాంకులతో విజయదుంధుబి మోగించారు.ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల ఉత్తరాంధ్ర ఏజీఎం కేవీ రమణ, ఎగ్జిక్యూటివ్ డీన్లు కె.బంగారుబాబు, ఎస్.రఘుకుమార్, వి.వాసుబాబు ఉత్తమ ర్యాంకుల సాధించిన విద్యార్థులు, ఈ విజయానికి దోహద పడిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు.



ర్యాంకుల సాధించిన విద్యార్థులతో శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం కేవీరమణ

వరుణ్ మోటార్స్ బ్రాంచి మేనేజర్, క్యాషియర్ అరెస్టు



వి.కొండారావు



ఎస్. రవికృష్ణ

గాజువాక, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వరుణ్ మోటార్స్ సంస్థలో పని చేస్తూ సంస్థకు చెందిన పాత ద్విచక్ర వాహనాల విక్రయాల్లో అక్రమ లావాదేవీలకు పాల్పడిన చోడవరం బ్రాంచి మేనేజర్ సేనాపతి రవికృష్ణ, క్యాషియర్ విస్సారపు కొండారావులను శనివారం గాజువాక పోలీసులు అరెస్టు చేశారు. సీఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రవికృష్ణ చోడవరం బ్రాంచి మేనేజర్‌గా పనిచేసినప్పుడు 2020 నుంచి 2025 మధ్య కాలంలో సుమారు 400 పాత ద్విచక్ర వాహనాలకు సంబంధించి డెలివరీ రశీదులను ఫోర్జరీ చేసి విక్రయించి అక్రమ లావాదేవీలకు పాల్పడినట్టు పోలీసుల విచారణలో వెల్లడించాడు. ఇందులో కొండారావు కూడా కీలకంగా వ్యవహరించినట్టు తేలింది. కాగా ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా ఉన్న వరుణ్ బజాజ్ బ్రాంచిలలో ఆర్థిక మోసాలు జరిగినట్టు వరుణ్ సంస్థ ప్రతినిధులు గతంలో గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి అప్పట్లో కొంతమందిని అరెస్టు చేయగా, తాజాగా పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను గాజువాక ప్రాంతంలో సీఐ పార్థసారథి అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.

యోగాంధ్రను విజయవంతం చేయాలి



యోగాసనాలు వేస్తున్న మహిళలు

పెదవాల్తేరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా శనివారం 20వ వార్డు చినవాల్తేరు రజికవీధి కల్యాణమండపంలో డ్వాక్రా మహిళలకు యోగా శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు బైరెడ్డి పోతన్నరెడ్డి మా ట్లాడుతూ యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలని మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ నెల 21న జరిగే యోగేంద్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతరం చేయాలని కోరారు. కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, సచివాయం సిబ్బంది, అర్‌పి సత్యవతి తదితరులు పాల్గొన్నా రు. అలాగే 19వ వార్డు పెదజాలారిపేటలో శనివారం సాయంత్రం సచివాలయం సిబ్బంది, అర్పీలు, డ్వాక్రా సంఘాల మహిళలు, టీడీపీ కార్యకర్తలకు యోగా శిక్షకులు ఆసనాలు నేర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయుకులు ఎం.బాపిరాజు, టి.రాజు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that the below mentioned schedule property belongs to Smt. Sidda (late) Jagadamba, W/o (late) Sri Kurma Rao having purchased the same under a registered sale deed dated 21-03-1979. Smt. Sidda Jagadamba died intestate leaving behind her three children (1) Sri Chandrasekhar (2) Sri Muralikrishna and (3) Smt. Yeggina Umarani as her class-I legal heirs. All the three children are in joint possession and enjoyment of the schedule property.

My client Sri Sidda Muralikrishna reliably learnt that the other legal heirs of Smt. Sidda (late) Jagadamba are trying to alienate the schedule property to third parties without the knowledge and consent of my client.

This is therefore, to caution the general public that the below mentioned schedule property is **NOT FOR SALE** and any transaction, any agreement to sell or any sale deed in any manner alienating the schedule property to third parties by anyone, without the knowledge and consent of my client is not valid and not binding on my client.

SCHEDULE PROPERTY

The Ground plus two floors building bearing D.No. 9-14-16, situated in an extent of 677 Sq.yards in Plot No. 61, in T.P. No. 16/61, T.S. No. 1036, in VIP Road, adjacent to IDBI Bank, Visakhapatnam -530003 and within the limits of GVMC, Visakhapatnam and bounded as follows: **EAST:** Plot No. 62 (Now IDBI Bank building), **SOUTH:** Plot No. 54 & 55, **WEST:** Plot No. 60 (Lotus Apartments), **NORTH:** Maddilapalem road (Now named as VIP Road).

B.V. RAMANJANEYA RAO
B. CHITTARANJAN KUMAR & B.V. KALPANA,
ADVOCATES
D.No. 49-28-9, Madhuranagar, Visakhapatnam -530016. Ph: 9848483399

కుంగిన రోడ్డుకు మరమ్మతు



కుంగిన చోట మరమ్మతు చేపట్టిన రోడ్డు

ఆరిలోవ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : పెదగదిలిలో గల మాజీ మేయర్ క్యాంపు కార్యాలయం ముందు, అలాగే శివాలయం ముందు యూజీడీ పైప్‌లైన్ వద్ద కుంగిపోయిన రోడ్డుకు మరమ్మతు చేపట్టారు.

ఈ సమస్యపై ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో కథనం రావడంతో స్పందించిన అధికారులు రోడ్డు మరమ్మతుకు చర్యలు తీసుకున్నారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

యోగాంధ్రలో భాగస్వాములుకండి: కలెక్టర్


కేంద్ర సంస్థల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్


కంచరపాలెం ప్రభుత్వ పాత ఐటీఐలో యోగా విన్యాసాల సాధన చేస్తున్న ఔత్సాహికులు



మురళీనగర్ స్కేటింగ్ పార్కులో యోగాంధ్ర సాధన కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, స్థానికులు

మహారాణిపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 21న నగరంలో ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పారిశ్రామిక సంస్థలు భాగస్వాములు కావాలని కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆయా సంస్థల ఉద్యోగులు, విద్యాసంస్థల విద్యార్థులు పాలుపంచుకునేలా చూడాలని కోరారు. నగరంలోని కేంద్ర ప్రభుత్వ, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో యోగాంధ్ర కార్యక్రమంపై కలెక్టర్ శనివారం సమావేశమయ్యారు. తమ సంస్థల తరపున ఎంతమంది, ఎక్కడ పాల్గొంటారనే సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి అందజేయాలని కోరారు. పోర్టు ట్రస్టు, స్టీల్ ప్లాంట్, హెచ్‌పీసీఎల్, కోరమండల్, దివీస్, ఐఐఎం, రైల్వే ప్రతినిధులు తమ సాధన వివరాలు తెలియజేశారు. యోగా దినోత్సవంలో పాల్గొనే అందరికీ టీ షర్టులు, చాపలు సమకూరుస్తామని కలెక్టర్ చెప్పారు. బీచ్‌రోడ్డులోని రెస్టారెంట్లు, హోటళ్లలో సందర్శకులు మరుగుదొడ్లు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని వాణిజ్య పన్నులు, ఆహార భద్రత శాఖల అధికారులను ఆదేశించారు. యోగా కార్యక్రమంలో పాల్గొనదలచిన వారికి అవసరమైన సమాచారం అందజేసేందుకు సాగరిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 0891-2942015, 40, 44, 55 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కంచరపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం కంచరపాలెం ప్రభుత్వ పాత ఐటీఐలో సిబ్బంది సాధన చేశారు. వివిధ ఆసనాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఐటీఐ ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్, సీనియర్ ఇన్‌స్ట్రక్టర్లు, విద్యార్థులు ఆసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వార్డు జనసేన అధ్యక్షుడు వింజుమూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మురళీనగర్: మురళీనగర్ వైశాఖీ స్పోర్ట్సు పార్కులో శనివారం యోగాంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పించారు. పార్కు కమిటీ అధ్యక్షుడు ఎస్.వరప్రసాద్ అధ్వర్యంలో శిక్షకులు, యోగా సాధన, ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. 21న బీచ్ రోడ్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్టర్ చేసుకుని సాధనలో పాల్గొన్నారు. వైశాఖీ పార్కు జీవితకాల సభ్యులు, వాకర్స్ పార్కు సభ్యులు, వనిత వాకర్స్ పార్కు సభ్యులు కార్యక్రమంలో హాజరయ్యారు.

అర్ధరాత్రి వరకు టీచర్ల బదిలీ కౌన్సెలింగ్

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన జడ్పీ వేదికగా శనివారం చివరి రోజు ఎస్జీటీ కౌన్సెలింగ్ అర్ధరాత్రి దాటిన తరువాత ముగిసింది. శనివారం ఉదయం సీనియార్టీ జాబితాలో 1601 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు వేగంగా సాగిన ఈ ప్రక్రియ తరువాత పలు సాంకేతిక సమస్యలతో చాలాసేపు నిలిచిపోయింది. దీంతో కౌన్సెలింగ్ కోసం వచ్చిన టీచర్లు నిరీక్షించాల్సి వచ్చింది. ఆ తరువాత మళ్లీ కౌన్సెలింగ్ ప్రారంభించారు. దీంతో అర్ధరాత్రి దాటిన తరువాత కూడా కొనసాగింది. శనివారంతో పూర్తిచేయాలన్న లక్ష్యంతో చేపట్టిన కౌన్సెలింగ్‌లో జాప్యం జరగడంతో టీచర్లు ఇబ్బందిపడ్డారు.

'గ్రంథాలయాల పునర్వికాసానికి ఉద్యమించాలి'



పౌర గ్రంథాలయంలో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తలు

సీతంపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాల పునర్వికాసానికి ఉద్యమించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ద్వారకానగర్‌లోని పౌరగ్రంథాలయంలో శనివారం మేధోమథనం పేరిట రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. విభిన్న రంగాల మేధావులు పాల్గొని గ్రంథాలయాల దిశ, దశ, ప్రజల కర్తవ్యం అన్న అంశంపై అభిప్రాయాలు, సూచనలు, భవిష్యత్తు కార్యాచరణను నిర్దేశించారు. సభకు అధ్యక్షత వహించిన ద్రవిడ విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కె.ఎస్.చలం మాట్లాడుతూ తెలుగులో పుస్తక ముద్రణలు తగ్గిపోయాయన్నారు. ఇందులో ప్రభుత్వ లోపమే కాదు.. మన లోపమూ ఉందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి, ప్రజలను సమాయత్తం చేయవలసిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక సమన్వయకర్త, కన్వీనర్ వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ గ్రంథాలయాలు నిస్తేజంగా ఉంటే సమాజానికి నష్టమని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం పూర్వ డీన్ ఆచార్య హెచ్.లజపతిరాయ్, దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ వ్యవస్థాపక వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.సత్యనారాయణ, ఆచార్య రొక్కం సుదర్శన్, ఎడిటర్ ఎంవీఎస్ శర్మ, రైటర్స్ అకాడమీ చైర్మన్ రమణమూర్తి, జర్నలిస్టు నల్లి ధర్మారావు, డాక్టర్ డి.వి.సూర్యారావు, బి.ఎల్ నారాయణ, ఎడిటర్ శిరేల సన్యాసిరావు, కె.నరసింహం, మేడా మస్తాన్ రెడ్డి, బద్రి కూర్మారావు, డాక్టర్ జైపాల్, జయదేవ హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

తల్లికి వందనం అమలుపై విద్యార్థుల సంబరాలు

కంచరపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం పథకం కింద చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి రూ.13 వేలు విడుదల చేయడంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అర్హులైన ప్రతి ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అందరికీ ఖాతాల్లో డబ్బు జమకావడంతో ఆనందం వ్యక్తమవుతోంది. జీవీఎంసీ 55వవార్డులో టీడీపీ నాయకురాలు ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో విద్యార్థులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యా మంత్రి నారా లోకేశ్‌ల చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. పండగ వాతావరణం నెలకొందని సుజాత అన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే వంశీకృష్ణ


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, మేయర్ పీలా శ్రీనివాసరావు తదితరులు

డాబాగార్డెన్స్/అల్లిపురం/మహారాణిపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): దక్షిణ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే సీహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం జీవీఎంసీ పరిధి 31, 33, 34 వార్డులలో పలు అభివృద్ధి పనులకు మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలసి శంకుస్థాపనలు చేశారు. 31వ వార్డులోని బొమ్మన వెనుక ప్రాంతంలోని సీసీ డ్రైన్లు, గంగులగడ్డ ఎదురుగా గోడ నిర్మాణం, చాకలిగెడ్డ వద్ద ఆర్‌సీసీ ర్యాంపు నిర్మాణం, గొల్లలపాలెంలో పనులు కలిపి రూ.25.5 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామన్నారు. మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యమన్నారు. 33వవార్డు ఎస్సీకాలనీలోని అల్లిపురం మోడల్ స్కూల్ వద్ద ఆర్చి నిర్మాణానికి, 34వ వార్డులోని భూపేష్ నగర్‌లో సిసి రోడ్లు, కాలువల నిర్మాణం, కొబ్బరితోట వద్ద ఆర్చి నిర్మాణానికి సుమారు రూ.39.79 లక్షల అంచనా వ్యయంతో జరిగే పనులకు ఎమ్మెల్యే, మేయర్‌లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, కూటమి నాయకులు బీశెట్టి వసంతలక్ష్మీ, గోపీకృష్ణ, ఆకుల రాజు, విల్లూరి చక్రవర్తి, వాసుపల్లి రామ్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. 36వ వార్డులో రూ.97 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు, మంధావారి వీధిలో కమ్యూనిటీ హాల్, ఆర్చ్, రంగిరీజువీధిలో అరుంధతి కమ్యూనిటీ హాల్, సున్నపు వీధిలో ఆర్చి నిర్మాణానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ, మేయర్ పీల శ్రీనివాసరావు, కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్ శంకుస్థాపన చేశారు. మాసిపోగు రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

బీచ్‌రోడ్డులో 268 కంపార్టుమెంట్లు

(1వ పేజీ తరువాయి)

వివరించారు. కేంద్రం నుంచి సుమారు రెండున్నర లక్షల మ్యాట్లు, టీషర్టులు నగరానికి చేరుకున్నాయని, వాటిని ఏయూలో భద్రపరిచామని కలెక్టర్ తెలిపారు. మిగిలినవి త్వరలో రానున్నాయన్నారు. ఈనెల 20వ తేదీ ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో 25 వేల మంది గిరిజన యువతతో సూర్యనమస్కారాలు నిర్వహించనున్నట్టు వివరించారు. ఇది కూడా ఒక రికార్డుగా నమోదుకానున్నదన్నారు. వారంతా 21వ తేదీ ఉదయం ఏయూలో యోగా ప్రదర్శనలో పాల్గొంటారన్నారు. యోగా దినోత్సవంలో ప్రధాన వేదిక ఆర్కే బీచ్‌రోడ్డులో ఏర్పాటుచేస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, ఇతర ప్రముఖులు ఆసీనులయ్యే ప్రధాన వేదిక ముందు వరుసలో నేవీకి చెందిన అధికారులు, ఇతర సిబ్బంది ఉంటారని వివరించారు.

21 నుంచి పాలీసెట్ కౌన్సెలింగ్

- ప్రభుత్వ కెమికల్, పాలిటెక్నిక్ కళాశాలల్లో నిర్వహణ
- 25 నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం
- జూలై 3న సీట్లు కేటాయింపు

కంచరపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : పాలీసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన నగరంలో గల ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లోని హెల్ప్‌లైన్ కేంద్రాల వద్ద నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్టు రెండు కళాశాలల ప్రిన్సిపాళ్లు కేవీ రమణ, కె. నారాయణరావు వెల్లడించారు. కౌన్సెలింగ్ ప్రక్రియ షెడ్యూల్‌ను సాంకేతిక శాఖ విడుదల చేయడంతో అధికారులు ధ్రువపత్రాల పరిశీలనకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ నెల 21న కౌన్సెలింగ్ ప్రారంభించి 28 వరకు ధ్రువపత్రాలను పరిశీలిస్తారు. ఏయే ర్యాంకుల వారు ఎక్కడికి హాజరుకావాలి, ఏయే పత్రాలు తీసుకురావాలన్నది తెలిపారు.

తేది	కెమికల్ కళాశాల	ప్రభుత్వ పాలిటెక్నిక్
జూన్ 21	మొదటి ర్యాంకు-7500	7501-15000
జూన్ 22	15001-23500	23501-32000
జూన్ 23	32001-41000	41001-50000
జూన్ 24	50001-59000	59001-68000
జూన్ 25	68001-77000	77001-86000
జూన్ 26	86001-95000	95001-104000
జూన్ 27	104001-112000	112001-120000
జూన్ 28	120001-127000	127001-లాస్ట్ ర్యాంకు

ఫీజు వివరాలు, తీసుకురావాల్సిన పత్రాలు

కౌన్సెలింగ్‌కు హాజరయ్యే వారు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి. ఓసీ/బీసీలు రూ.700, ఎస్సీ/ఎస్టీలు రూ.250 చెల్లించాలి. కౌన్సెలింగ్‌కు ఒక రోజు ముందు చెల్లించవచ్చు. హాల్ టిక్కెట్, ర్యాంకు కార్డు, పదో తరగతి మార్కుల జాబితా, 4 నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, టీసీ, కుల, నివాస, ఆదాయ ధ్రువపత్రాలు తీసుకురావాలి.

విజయవాడలో ప్రత్యేక కేటగిరీ అభ్యర్థులకు..

ప్రత్యేక కేటగిరీ అభ్యర్థులు, దివ్యాంగులు, ఎన్‌సీసీ, క్యాప్, ఆంగ్లో ఇండియన్స్, స్పోర్ట్స్ & గైడ్స్ అభ్యర్థులకు నిర్దేశిత ర్యాంకులు, తేదీల ప్రకారం విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మాత్రమే ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుంది.

వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి..

ధ్రువపత్రాల పరిశీలన చేయించుకున్న అభ్యర్థులు మొదటి ర్యాంకు నుంచి 50 వేలు ర్యాంకు వరకు ఈనెల 25, 26 తేదీల్లోను వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. 27, 28 తేదీల్లో 50001 నుంచి 90 వేలు ర్యాంకు వరకు గల అభ్యర్థులు, 29, 30 తేదీల్లో 90001 నుంచి చివరి ర్యాంకు వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. జూలై ఒకటో తేదీన ఆప్షన్లలో మార్పులు/చేర్పులు చేసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. జూలై 3న సీట్లు కేటాయిస్తారు.

నీట్ ఫలితాల్లో ఎసెంట్ విజయకేతనం


భార్గవ్‌రామ్‌ను అభినందిస్తున్న డైరెక్టర్ మురళీకృష్ణ

డాబాగార్డెన్స్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నీట్-2025 ఫలితాలు ఎసెంట్ విశిష్టతకు నిదర్శనంగా నిలిచాయని డైరెక్టర్ ఎం.వి.ఆర్.మురళీకృష్ణ తెలిపారు. ఈ ఫలితాల్లో మర్రపు తులసీ భార్గవ్‌రామ్ కేటగిరీ 55వ ర్యాంకు, ఓపెన్ కేటగిరీలో 211వ ర్యాంక్ సాధించారని తెలిపారు. ఎస్.ఇంద్రావతి 402, కాండ్రేగుల అనూష 905, పి.విల్సాన్ 1582, సీహెచ్.దామోదరరావు1742, చౌదరి ప్రేమ్‌కుమార్ 1782, డి.హన్సిక 2171, ఎం.ప్రవల్లిక 2742, వెంకటసాయికృష్ణ 2956 ర్యాంకులు వచ్చాయన్నారు. ఎసెంట్ విద్యార్థులు అన్ని కేటగిరీలలో ఫలితాలు సాధించారన్నారు. మొట్టమొదటి బ్యాచ్‌లోని అతి తక్కువ మంది విద్యార్థుల నుంచి ఎక్కువ ర్యాంకులు సాధించగలరని నిరూపించామన్నారు. ఒకే ఒక్క క్యాంపస్ నుంచి నీట్‌లో 100 మంది మంచి ర్యాంకులు సాధించారన్నారు. దీనికి వెనుక తమ డైరెక్టర్లు, అధ్యాపక బృందం కృషి, పట్టుదల ఉన్నాయన్నారు. ప్రతీ విద్యార్థిలో ప్రతిభను వెలికితీసి ఇటువంటి అద్భుత విజయాలు సాధించడం ఎసెంట్‌కు ఆనవాయితీగా మారిందన్నారు.

శ్రీవిశ్వ విద్యార్థుల విజయభేరి


నీట్‌లో ప్రతిభ చూపిన శ్రీవిశ్వ విద్యార్థులు

సీతంపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నీట్ ఫలితాల్లో శ్రీవిశ్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించారు. వివిధ కేటగిరీలలో గుంటుకు గురుచరణ్ 207వ ర్యాంకు, జామి గిరిజ 425, డి.అజయ్ 1,865, ఎ.లక్ష్మీరాజు 2,228, ఎస్.హర్షవర్ధన్ 2,856, డి.వివేక్ 3,260, టి.కావ్య ప్రవల్లిక 5,180వ ర్యాంకు సాధించారు. వెయ్యిలోపు ర్యాంకు ఇద్దరు, అయిదువేల లోపు 8 మంది, పదివేల లోపు 16 మంది ఘనత సాధించారు. దాదాపు 131 మంది విద్యార్థులు నీట్‌లో సీటు పొందే ర్యాంకులు తెచ్చుకున్నట్లు కళాశాల డైరెక్టర్ పి.సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీవిశ్వ విద్యా సంస్థల చైర్మన్ కె.ధర్మరాజు పాల్గొని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బందిని అభినందించారు.

నీట్‌లో మెరిశారు

(1వ పేజీ తరువాయి)

చేసుకున్నారు. ఓపెన్ కేటగిరీలో డి.సూర్యచరణ్‌కు 59వ ర్యాంకు, పి.అవినాష్ 64, ఎర్రా సమీర్ కుమార్ 70, కె.నిధి 116, జి.గురుచరణ్ 207, టి.శ్రీనిధి 238, డి.జాహ్నవి 358, జామి గిరిజ 425, ఎం.జయదీప్ 672వ ర్యాంకు, జి.లక్ష్మీచరణ్ 875వ ర్యాంకు సాధించారు. వివిధ కేటగిరీల్లో చూస్తే 402, 905, 1582, 1742, 1782, 2190, 2742, 2956 ర్యాంకులు లభించాయి. నగరంలో శ్రీచైతన్య, నారాయణ, శ్రీవిశ్వ, అసెంట్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారు. ఓపెన్ కేటగిరీలో 1000లోపు ర్యాంకర్లకు ఎయిమ్స్, ఇతర ప్రముఖ వైద్య కళాశాలల్లో సీట్లు లభించనున్నాయి.

చిన్నతనం నుంచి డాక్టర్ కావాలని కోరిక

- 59వ ర్యాంకర్ సూర్యచరణ్

పాయకరావుపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): తనకు చిన్నతనం నుంచి డాక్టర్ కావాలనే కోరిక ఉండేదని జాతీయ స్థాయిలో జనరల్ కేటగిరీలో 59వ ర్యాంకు సాధించిన దేశిన సూర్యచరణ్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపాడు. కాకినాడ జిల్లా బెండపూడి గ్రామం తమ స్వస్థలమని, తండ్రి ప్రసాద్ రైతు అని, తల్లి వాణి గృహిణి అని తెలిపాడు. అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు గ్రామంలో గల అమ్మమ్మ ఇంట్లో ఉండి ఒకటి నుంచి 4వ తరగతి వరకు గాంధీ మోడల్ స్కూల్లో చదువుకున్నానన్నాడు. అనంతరం తల్లిదండ్రులు పాయకరావుపేట వచ్చేయడంతో 5 నుంచి 10వ తరగతి వరకూ శ్రీప్రకాష్ విద్యాసంస్థల్లో చదువుకున్నానన్నాడు. ఇంటర్ విశాఖపట్నంలోని నారాయణ విద్యా సంస్థల్లో చదివానని, ఢిల్లీ ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్‌లో చేరడం తన లక్ష్యమన్నాడు. తదుపరి న్యూరాలజిస్టు కావాలనుందని తెలిపాడు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుకున్న దరఖాస్తుదారులతో ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, పరశురామరాజు తదితరులు

సీతమ్మధార, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): సీతమ్మధార బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లో గల ఉత్తర నియోజకవర్గం బీజేపీ కార్యాలయంలో పలువురు దరఖాస్తుదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు శనివారం అందచేశారు. పీఎన్ఎస్ వర్మ చిన్నకొండేపూడి రూ.3.5 లక్షలు, సాయిచరణ్ ప్రకాష్ రూ.2 లక్షలు, కోయిలాడ పద్మావతికి రూ.30 వేలు, మాణిక్యరావు రూ.60 వేలు, కె.అలివేలు మంగదేవి రూ.70 వేలు, స్వామిరెడ్డి రాజేశ్వరి 75,090 మొత్తాలకు చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలో ఎవరైనా అనారోగ్యం పాలైతే ఆసుపత్రికి సంబంధించిన ఒరిజనల్ బిల్లులు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, శ్యామల దీపిక, జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ఉషాకిరణ్, కన్వీనర్ సురేష్‌బాబు, పలు వార్డుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాన్నకు ప్రేమతో...

(1వ పేజీ తరువాయి)

తొలిసారి 1910లో ఫాదర్స్ డేను నిర్వహించారు. అమెరికాకు చెందిన సోనోరా స్మార్ట్ డాడ్ అనే మహిళ తన తండ్రి గౌరవార్థం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం వందకుపైగా దేశాల్లో ఫాదర్స్ డే వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేకమైన రోజున పిల్లలు తమ తండ్రితో ఎక్కువ సమయం గడపడం, విలువైన బహుమతులను అందించడం ద్వారా వారిని ఆనందంగా ఉంచే ప్రయత్నం చేస్తుంటారు.

తండ్రి త్యాగాన్ని గుర్తించాలి

పిల్లల శ్రేయస్సు కోసం నిరంతరం తండ్రి ఎంతగానో పరితపిస్తుంటాడు. శ్రమిస్తుంటాడు. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్ర ఎంతో ఉంటుంది. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి. తండ్రికి గౌరవాన్ని ఇవ్వడంతో పాటు వారి త్యాగాలను గుర్తించాలి.

ఇలా చేయండి..

ప్రతిరోజూ ఎంతో కొంత సమయం తండ్రితో గడిపేందుకు యత్నించాలి. దూరంగా ఉంటే వారితో రోజుకు ఒకసారైనా ఫోన్‌లో మాట్లాడాలి. ఆరోగ్యం గురించి వాకబు చేయాలి. హెల్త్ బీమా వంటివి తీసుకుని వారి ఆరోగ్యానికి రక్షణ కవచాన్ని ఏర్పాటుచేయాలి. ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి. చివరి దశలో కంటికి రెప్పలా చూసుకుంటూ ముందుకుసాగాలి.

సింహాచలంలో గోడ కూలిన ఘటనపై మరో ఇద్దరికి నోటీసులు

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): సింహాచలంలో చందనోత్సవం నాడు గోడ కూలి ఏడుగురు మరణించిన ఘటనలో పోలీసులు కనక మహాలక్ష్మి దేవస్థానంలో ఈఈగా పనిచేస్తున్న సీహెచ్.రమణ, డీఈ నాగేశ్వరరావులకు కూడా నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. వారిద్దరూ ఆ రోజు కొండపై విధుల్లో ఉన్నారు. తాజాగా గోపాలపట్నం పోలీసులు సింహాచలం కొండపైకి వచ్చి పలువురు సిబ్బందితో మాట్లాడి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేసుకున్నారు. ఈ కేసులో ప్రభుత్వం దేవస్థానం ఈఈ సహా మరో నలుగురు ఇంజనీర్లను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.

రైల్వే స్టేషన్‌లో గంజాయి పట్టివేత

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది శనివారం ప్లాట్‌ఫామ్‌లపై తనిఖీలు చేస్తున్న సమయంలో తమిళనాడుకు చెందిన అలమీన్, అజిత్ అయ్యప్పన్ అనే ఇద్దరు భువనేశ్వర్ నుంచి గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డారని, వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామని రైల్వే పోలీసులు తెలిపారు. వారి నుంచి 11 కిలోల గంజాయి సంచులను స్వాధీనం చేసుకున్నారు.

వృత్తి నైపుణ్యంతోనే గుర్తింపు


జస్టిస్ రవిని సత్కరిస్తున్న వీసీ ప్రొఫెసర్ సూర్యప్రకాశరావు తదితరులు

సబ్బవరం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : వృత్తి నైపుణ్యంతోనే న్యాయవాదులు గుర్తింపు పొందగలరని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి అన్నారు. ఇక్కడి దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్, డీఎస్ఎన్ఎల్‌యూ ఆధ్వర్యంలో లీగల్ ఓరియంటేషన్ ప్రోగ్రాం శనివారం ముగిసిన సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో జస్టిస్ రవి ముఖ్య అతిథిగా ప్రసంగించారు. న్యాయవాద వృత్తిలో రాణించేందుకు అవసరమైన లక్షణాలను సమగ్రంగా వివరించారు. నీతి, నైతికత వృత్తిలో ఎదుగుదలకు ఎంతో అవసరమన్నారు. కొత్తగా వృత్తిలోకి అడుగుపెడుతున్న యువ న్యాయవాదులకు ఓపిక, సహనం ఉండాలని సూచించారు. సీనియర్ న్యాయవాదులను తరచూ కలుస్తూ వారి సలహాలు, సూచనలు తీసుకుంటే సొంతంగానే ఎదగవచ్చునన్నారు. అనంతరం వర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథ్‌రెడ్డి, బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సిరపురపు కృష్ణమోహన్ తదితరులు ఆయనను ఘనంగా సత్కరించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏపీ సభ్యులు ఆలూరి రామిరెడ్డి, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలిగినీడి చిదంబరం, బార్ కౌన్సిల్ విశాఖపట్నం సభ్యులు పి.నరసింగరావు, గంటా రామారావు, కీర్తి రామ జోగేశ్వరరావు పాల్గొన్నారు.

సమాచార శాఖ ఉప సంచాలకులుగా రమేష్


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న డీడీ రమేష్

మహారాణిపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): సమాచార పౌర సంబంధాల శాఖ, విశాఖపట్నం ఉప సంచాలకులు (పూర్తి అదనపు బాధ్యతలు)గా డి.రమేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటి వరకు విజయనగరంలో ఏడీగా సేవలందించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో విశాఖపట్నంలోని ఎస్ఐసీ (రాష్ట్ర సమాచారం కేంద్రం) ఏడీగా వచ్చేసిన ఆయన విశాఖపట్నం, సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఉప సంచాలకులుగా శుక్రవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. సంబంధిత పత్రాలపై సంతకాలు చేశారు. శనివారం ఉదయం కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్‌లను వారి ఛాంబర్లలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. రమేష్ నియామకం పట్ల సమాచార శాఖ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

నిబంధనలు పాటించకపోతే ప్రమాదం

(1వ పేజీ తరువాయి)

ఇవేవీ ప్రశ్నించకపోవడం గమనార్హం.

ఫార్మా ప్రతినిధులతో సమావేశం

ప్రమాద స్థలం పరిశీలన పూర్తయిన తరువాత ఏపీపీసీబీ చైర్మన్ కృష్ణయ్య రాంకీ ఫార్మా సిటీలో కంపెనీల ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫార్మా కంపెనీలలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని, చాలామంది మరణిస్తున్నారని, వీటిని నిరోధించడానికి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి కంపెనీ తరచూ సేఫ్టీ ఆడిట్, మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. ఉద్యోగులకు భద్రత నియమాలు, ప్రాసెసింగ్ దశలో వ్యవహరించే తీరుపై నిరంతర శిక్షణ ఇవ్వాలన్నారు. అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పర్సనల్ ప్రొటెక్టివ్ కిట్లు ధరించేలా చూడాలన్నారు. సిబ్బంది భద్రత పూర్తిగా యాజమాన్యమే తీసుకోవాలన్నారు. ప్రమాదకరమైన ఉత్పత్తుల తయారీ నైపుణ్యం కలిగిన వారి పర్యవేక్షణలోనే జరగాలన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించేందుకు నిరంతరం విజిలెన్స్ విభాగం పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ప్రసాదరావు, ఫ్యాక్టరీస్ జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శివశంకరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంటులో రెండో విడత వీఆర్ఎస్!

(1వ పేజీ తరువాయి)

ప్రస్తుతం ప్లాంటులో ఉన్న పర్మనెంట్ ఉద్యోగులను మరింత తగ్గించేందుకుగాను మార్గదర్శకాలను విడుదల చేసింది. అధికారులకు, కార్మికులకూ ఈ పథకం వర్తిస్తుంది. సంస్థలో 15 ఏళ్ల సర్వీసును పూర్తి చేసుకుని, 45 ఏళ్లు దాటినవారు ఇందుకు అర్హులుగా పేర్కొంది. గుజరాత్ మోడల్ ప్రకారం సంస్థలో ఇప్పటికే పూర్తిచేసుకున్న సర్వీసుకు ఏడాదికి 35 రోజుల వేతనం (బేసిక్ ప్లస్ డీఏ), మిగిలి ఉన్న సర్వీసుకు ఏడాదికి 25 రోజుల వేతనాన్ని చెల్లించనున్నారు. పదవీ విరమణ సమయంలో చెల్లించే పీఎఫ్, గ్రాట్యుటీ, ఈఎల్ ఎన్‌క్యాష్‌మెంట్, పోస్టు మెడికల్, హోమ్ టౌన్ ట్రావెలింగ్ అలవెన్స్ వంటివి చెల్లిస్తారు. కాగా చార్టర్డ్ అకౌంటెంట్స్ కంపెనీ సెక్రటరీలు, మెడికల్ స్పెషలిస్టు, బాయిలర్ ఆపరేటర్స్, మైనింగ్ ఇంజనీర్లు ఈ పథకానికి అర్హులు కారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఈపీఎస్ఎస్ పోర్టల్‌లో పొందుపరిచారు. ఆసక్తి గలవారు జూలై 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే ఉపసంహరణకు జూలై 18వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు.

రేపటి నుంచి అఖిలపక్ష కార్మిక సంఘాల నిరసన

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు జిల్లాలో అఖిలపక్ష కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమాలను చేపడతాయని జేఏసీ చైర్మన్ జగ్గునాయుడు తెలిపారు. సీఐయూటీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న ప్రధాని మోదీ విశాఖ వస్తున్నారని, స్టీల్‌ప్లాంటును విక్రయించబోమని ఆయన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ తాము నిరసనలు చేపడుతున్నామన్నారు.





సినిమా గైడ్

- డ్రాగన్ 3డి : జగదాంబ
- బల్లెరినా : రమాదేవి
- గేంబ్లర్స్ : శారద
- థగ్ లైఫ్ : మెలోడి, సంగం, కామేశ్వరి, శ్రీరామా, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం) అరుణ (పెదగంట్యాడ)
- భైరవం: శ్రీకన్య, శరత్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక)
- సింగిల్ : గోకుల్, మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- శుభం: శ్రీకన్య, కిన్నెర, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), గణేష్ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 24, వంకాయలు (తెలుపు) 32, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 18, పచ్చిమిర్చి, కాకరకాయలు 34, బీరకాయలు 32, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 36, క్యాబేజి 18, క్యారెట్ 40 దొండకాయలు 20, బంగాళదుంపలు 19, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 54, అల్లం (పాతది)52, బరబాటి 30, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 70, బద్దచిక్కుడు 50,దోస కాయలు 16, వె ల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 80, కీరదోస 30, కాప్సికమ్ 68, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 30, కంద 56, దేముడు చిక్కుడు 56, గోరు చిక్కుడు 38, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4 , చుక్క కూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోట కూర (కట్ట) 4, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 18, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు

బ్రాయిలర్	
రైతు ధర	83
లైవ్ ధర	103
విత్ స్కిన్	176
స్కిన్‌లెస్	186

యోగాంధ్ర కోసం ముమ్మర సాధన

మద్దిలపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 21న యోగాంధ్ర కార్యక్రమానికి సన్నద్ధ ప్రక్రియలో భాగంగా శివాజీపార్కులో శనివారం టీడీపీ జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో రిహార్సల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షణ తరగతులు పూర్తి చేసిన శిక్షకులు పాల్గొని సచివాలయాల సిబ్బంది, ఆర్పీలు, డ్వాక్రా మహిళలకు యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. అలాగే ఈ నెల 21న బీచ్‌రోడ్డులో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో ఎటువంటి ఆసనాలు వేయాల్సి ఉంటుందో నేర్పించారు. ఈ సందర్భంగా బొట్టా వెంకటరమణ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠాత్మకంగా తీసుకున్న యోగాంధ్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యోగా అనేది మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అందుకే ప్రతీ ఒక్కరు యోగా చేయాలన్నారు.


యోగాసనాలు సాధన చేస్తున్న దృశ్యం

కార్యక్రమంలో యోగా శిక్షకులు లక్ష్మి, భవానీ, టీడీపీ నాయకులు ఒమ్మి అప్పారావు, రవీంద్ర, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్సులో యోగాంధ్ర రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్‌ల ఏర్పాటు


యోగాంధ్ర రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్‌ను ప్రారంభించిన ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు

ద్వారకా బస్‌స్టేషన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ ద్వారకా కాంప్లెక్సులో పదిచోట్ల యోగాంధ్ర రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేశారు. ప్రయాణికుల ఇన్ గేట్, అవుట్ గేట్, టికెట్ల కౌంటర్, రిజర్వేషన్ కౌంటర్ల వద్ద, ప్రయాణికులు వేచివుండే కారిడార్, భోజన హోటల్ గేటు వద్ద, ఆర్-కార్యాలయం, లాజిస్టిక్స్ ప్రధాన కార్యాలయం, పార్సిల్ డెలివరీ గొడౌన్, స్టాల్స్, తదితర చోట్ల వీటిని ఏర్పాటు చేశారు. శనివారం వీటిని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు ప్రారంభించారు. యోగాంధ్రలో పాల్గొనే వారు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేశారు. ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉండే ఉండే ద్వారకా కాంప్లెక్సులో క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయడం వల్ల ఎక్కువ మంది రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంటుందని వీటిని ఏర్పాటు చేసినట్టు రీజనల్ మేనేజర్ తెలిపారు. అలాగే మద్దిలపాలెం, వాల్తేరు, విశాఖపట్నం, గాజువాక, సింహాచలం, స్టీల్ సిటీ, మధురవాడ డిపోలతో పాటు ఎంవీపీ కాలనీ కాంప్లెక్సులోనూ క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి క్యూఆర్ కోడ్ వద్ద ఒక ఉద్యోగిని ఏర్పాటు చేసి ఎలా రిజిస్ట్రేషన్ చేయాలో ప్రయాణికులకు వివరిస్తున్నామ న్నారు. కార్యక్రమంలో ద్వారకా బస్‌స్టేషన్ మేనేజర్ పీబీఎంకే రాజు, పలువురు అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

నీట్ ఫలితాల్లో నారాయణ ప్రభంజనం



ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న డీజీఎం డి.హనుమంతరావు

సిరిపురం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : నీట్-2025 ఫలితాల్లో విశాఖపట్నం నారాయణ విద్యార్థులు మరోసారి విజయకేతనం ఎగురవేసినట్టు సంస్థ డీజీఎం డి.హనుమంతరావు తెలిపారు. గడిచిన 22 ఏళ్లుగా విశాఖపట్నంలో ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేసిన నారాయణ అదే పంథాను కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా అత్యుత్తమ ఫలితాలను సాధించడం ఆనందంగా ఉందన్నారు. నీట్-2025 ఆలిండియా ఫలితాలకు సంబంధించి వివిధ కేటగిరిల్లో విశాఖపట్నం నారాయణ విద్యార్థులు 17, 45, 232, 294, 532, 585, 979, 996 తదితర ర్యాంకులతో పాటు ఓపెన్ కేటగిరిలో 100లోపు రెండు ర్యాంకులు సాధించారన్నారు. దేశిన సూర్యచరణ్ 59వ ర్యాంకు, యర్రా సమీర్‌కుమార్ 70వ ర్యాంకు వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారన్నారు.ఈ ర్యాంకులు సాధించడం వెనుక అధ్యాపకుల కృషి ఎంతో ఉందన్నారు. విద్యార్థుల మనస్తత్వాన్ని అర్థం చేసుకొని దానికి అనుగుణంగా బోధిస్తూ వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ వారిలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంపొందించడం ద్వారా ఇన్ని విజయాలు సాధించగలిగామని తెలిపారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు డీజీఎండి.హనుమంతరావు, డీన్స్ ప్రిన్సిపాల్స్ అభినందించారు.

అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాలు


మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, పాల్గొన్న కార్పొరేటర్ మంగవేణి, టీడీపీ యువనేత ప్రతాపరుద్ర తదితరులు

ఎంవీపీ కాలనీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : తూర్పు నియోజకవర్గం పరిధిలో అనారోగ్యంతో వైద్యం చేయించుకుంటున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం లభించింది. ఎంవీపీ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు బాధితులకు చెక్కులను అందజేశారు. పదో వార్డుకు చెందిన చందక అప్పల నరసయ్యకు రూ.75 వేలు, జి.సంతోష్‌కు రూ.90,951లు, కె.ప్రకాష్‌కు రూ. 50 వేలు మంజూరయ్యాయి. కార్యక్రమంలో 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి, గేదెల లావణ్య, టీడీపీ నాయకులు వెలగపూడి ప్రతాప్‌రుద్ర, రాజశేఖర్, బొట్ట వెంకటరమణ, నక్క కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారి

మద్దిలపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 22వ వార్డు శివాజీపాలెంలోని అనుభవ్ టాలెంట్ స్కూల్ రోడ్డు అధ్వానంగా తయారైంది. ఇక్కడ ఆరు నెలల కిందట అండర్ డ్రైనేజీ పైపులైన్ పనులు చేపట్టారు. రహదారిని తవ్వి పైపులైనులు వేసిన తర్వాత గోతులను మాత్రం అలాగే వదిలేశారు. పైపులైన్ల వేసిన రహదారిని సిమెంట్‌తో మరమ్మతులు చేయాల్సి ఉంది. కానీ కాంట్రాక్టర్ మట్టితో గోతులను పూడ్చేశారు. దీంతో రహదారి గోతులమయమై స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. వాహన రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


గోతులమయంగా రహదారి

చిట్స్ వాయిదాలు చెల్లించని ఖాతాదారుపై ఫిర్యాదు

ఎంవీపీ కాలనీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : చిట్ పాడుకుని నెలసరి సొమ్ము చెల్లించని మహిళపై చిట్స్ నిర్వాహకురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఏఎస్ఐ ఆదిరాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆదర్శనగర్‌లో నివాసం ఉంటున్న కోన పద్మ 20 మంది సభ్యులతో చిట్స్ నిర్వహిస్తోంది. రూ.మూడు లక్షల విలువైన మూడు చిట్స్ కోసం కేరపల్లి జ్యోతి సభ్యురాలిగా చేరింది. కొద్ది నెలల్లోనే మూడు చిట్స్‌ను పాడిన జ్యోతి సొమ్ము తీసుకొంది. అయితే వాయిదాలు చెల్లించకపోవడంతో అడిగితే.. జ్యోతి, ఆమె కుమారుడు పవన్ తమతో గొడవ పడుతున్నారని, తనను మోసం చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

నీట్ ఫలితాల్లో శ్రీచైతన్య హవా

మద్దిలపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : నీట్-2005 ఫలితాల్లో శ్రీచైతన్య ఉత్తరాంధ్ర విద్యార్థులు తమ హవా కొనసాగించారు. జాతీయస్థాయిలో అత్యున్నత ర్యాంకులు సాధించి సత్తాచాటారు. జాతీయస్థాయి ఓపెన్ కేటగిరిలో పి.అవినాష్ 64వ ర్యాంకు, కె.నిధి 116, టి.శ్రీనిధి 238, డి.జాహ్నవి 358, ఎం.జయదీప్ 672, జి.లక్ష్మీచరణ్ 875వ ర్యాంకులు సాధించారు. విశాఖపట్నం శ్రీచైతన్య మెడికల్ అకాడమీకి చెందిన 368 మందికి పైగా విద్యార్థులు మెడికల్‌సీట్లు పొందగలిగే ర్యాంకులతో విజయదుంధుబి మోగించారు.ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల ఉత్తరాంధ్ర ఏజీఎం కేవీ రమణ, ఎగ్జిక్యూటివ్ డీన్లు కె.బంగారుబాబు, ఎస్.రఘుకుమార్, వి.వాసుబాబు ఉత్తమ ర్యాంకుల సాధించిన విద్యార్థులు, ఈ విజయానికి దోహద పడిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు.


ర్యాంకుల సాధించిన విద్యార్థులతో శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం కేవీరమణ

వరుణ్ మోటార్స్ బ్రాంచి మేనేజర్, క్యాషియర్ అరెస్టు


వి.కొండారావు


ఎస్. రవికృష్ణ

గాజువాక, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వరుణ్ మోటార్స్ సంస్థలో పని చేస్తూ సంస్థకు చెందిన పాత ద్విచక్ర వాహనాల విక్రయాల్లో అక్రమ లావాదేవీలకు పాల్పడిన చోడవరం బ్రాంచి మేనేజర్ సేనాపతి రవికృష్ణ, క్యాషియర్ విస్సారపు కొండారావులను శనివారం గాజువాక పోలీసులు అరెస్టు చేశారు. సీఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రవికృష్ణ చోడవరం బ్రాంచి మేనేజర్‌గా పనిచేసినప్పుడు 2020 నుంచి 2025 మధ్య కాలంలో సుమారు 400 పాత ద్విచక్ర వాహనాలకు సంబంధించి డెలివరీ రశీదులను ఫోర్జరీ చేసి విక్రయించి అక్రమ లావాదేవీలకు పాల్పడినట్టు పోలీసుల విచారణలో వెల్లడించాడు. ఇందులో కొండారావు కూడా కీలకంగా వ్యవహరించినట్టు తేలింది. కాగా ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా ఉన్న వరుణ్ బజాజ్ బ్రాంచిలలో ఆర్థిక మోసాలు జరిగినట్టు వరుణ్ సంస్థ ప్రతినిధులు గతంలో గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి అప్పట్లో కొంతమందిని అరెస్టు చేయగా, తాజాగా పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను గాజువాక ప్రాంతంలో సీఐ పార్థసారథి అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.

యోగాంధ్రను విజయవంతం చేయాలి


యోగాసనాలు వేస్తున్న మహిళలు

పెదవాల్తేరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా శనివారం 20వ వార్డు చినవాల్తేరు రజికవీధి కల్యాణమండపంలో డ్వాక్రా మహిళలకు యోగా శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు బైరెడ్డి పోతన్నరెడ్డి మా ట్లాడుతూ యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలని మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ నెల 21న జరిగే యోగేంద్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతరం చేయాలని కోరారు. కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, సచివాయం సిబ్బంది, ఆర్‌పి సత్యవతి తదితరులు పాల్గొన్నా రు. అలాగే 19వ వార్డు పెదజాలారిపేటలో శనివారం సాయంత్రం సచివాలయం సిబ్బంది, ఆర్పీలు, డ్వాక్రా సంఘాల మహిళలు, టీడీపీ కార్యకర్తలకు యోగా శిక్షకులు ఆసనాలు నేర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయుకులు ఎం.బాపిరాజు, టి.రాజు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుంగిన రోడ్డుకు మరమ్మతు



కుంగిన చోట మరమ్మతు చేపట్టిన రోడ్డు

ఆరిలోవ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : పెదగదిలిలో గల మాజీ మేయర్ క్యాంపు కార్యాలయం ముందు, అలాగే శివాలయం ముందు యూజీడీ పైప్‌లైన్ వద్ద కుంగిపోయిన రోడ్డుకు మరమ్మతు చేపట్టారు.

ఈ సమస్యపై ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో కథనం రావడంతో స్పందించిన అధికారులు రోడ్డు మరమ్మతుకు చర్యలు తీసుకున్నారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.







యోగాంధ్రలో భాగస్వాములుకండి: కలెక్టర్


కేంద్ర సంస్థల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్


కంచరపాలెం ప్రభుత్వ పాత ఐటీఐలో యోగా విన్యాసాల సాధన చేస్తున్న ఔత్సాహికులు



మురళీనగర్ స్కేటింగ్ పార్కులో యోగాంధ్ర సాధన కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, స్థానికులు

మహారాణిపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 21న నగరంలో ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పారిశ్రామిక సంస్థలు భాగస్వాములు కావాలని కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆయా సంస్థల ఉద్యోగులు, విద్యాసంస్థల విద్యార్థులు పాలుపంచుకునేలా చూడాలని కోరారు. నగరంలోని కేంద్ర ప్రభుత్వ, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో యోగాంధ్ర కార్యక్రమంపై కలెక్టర్ శనివారం సమావేశమయ్యారు. తమ సంస్థల తరపున ఎంతమంది, ఎక్కడ పాల్గొంటారనే సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి అందజేయాలని కోరారు. పోర్టు ట్రస్టు, స్టీల్ ప్లాంట్, హెచ్‌పీసీఎల్, కోరమండల్, దీవీస్, ఐఐఎం, రైల్వే ప్రతినిధులు తమ సాధన వివరాలు తెలియజేశారు. యోగా దినోత్సవంలో పాల్గొనే అందరికీ టీ షర్టులు, చాపలు సమకూరుస్తామని కలెక్టర్ చెప్పారు. బీచ్‌రోడ్డులోని రెస్టారెంట్లు, హోటళ్లలో సందర్శకులు మరుగుదొడ్లు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని వాణిజ్య పన్నులు, ఆహార భద్రత శాఖల అధికారులను ఆదేశించారు. యోగా కార్యక్రమంలో పాల్గొనదలచిన వారికి అవసరమైన సమాచారం అందజేసేందుకు సాగరిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 0891-2942015, 40, 44, 55 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కంచరపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం కంచరపాలెం ప్రభుత్వ పాత ఐటీఐలో సిబ్బంది సాధన చేశారు. వివిధ ఆసనాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఐటీఐ ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్, సీనియర్ ఇన్‌స్ట్రక్టర్లు, విద్యార్థులు ఆసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వార్డు జనసేన అధ్యక్షుడు వింజుమూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మురళీనగర్: మురళీనగర్ వైశాఖీ స్పోర్ట్సు పార్కులో శనివారం యోగాంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పించారు. పార్కు కమిటీ అధ్యక్షుడు ఎస్.వరప్రసాద్ అధ్వర్యంలో శిక్షకులు, యోగా సాధన, ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. 21న బీచ్ రోడ్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్టర్ చేసుకుని సాధనలో పాల్గొన్నారు. వైశాఖీ పార్కు జీవితకాల సభ్యులు, వాకర్స్, పార్కు సభ్యులు, వనిత వాకర్స్ పార్క్ సభ్యులు కార్యక్రమంలో హాజరయ్యారు.

తల్లికి వందనం అమలుపై విద్యార్థుల సంబరాలు

కంచరపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం పథకం కింద చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి రూ.13 వేలు విడుదల చేయడంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అర్హులైన ప్రతి ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అందరికీ ఖాతాల్లో డబ్బు జమకావడంతో ఆనందం వ్యక్తమవుతోంది. జీవీఎంసీ 55వవార్డులో టీడీపీ నాయకురాలు ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో విద్యార్థులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యా మంత్రి నారా లోకేశ్‌ల చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. పండగ వాతావరణం నెలకొందని సుజాత అన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే వంశీకృష్ణ

డాబాగార్డెన్స్/అల్లిపురం/మహారాణిపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): దక్షిణ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే సీహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం జీవీఎంసీ పరిధి 31, 33, 34 వార్డులలో పలు అభివృద్ధి పనులకు మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలసి శంకుస్థాపనలు చేశారు. 31వ వార్డులోని బొమ్మన వెనుక ప్రాంతంలోని సీసీ డ్రైన్లు, గంగులగడ్డ ఎదురుగా గోడ నిర్మాణం, చాకలిగెడ్డ వద్ద ఆర్‌సీసీ ర్యాంపు నిర్మాణం, గొల్లలపాలెంలో పనులు కలిపి రూ.25.5 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామన్నారు. మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యమన్నారు. 33వవార్డు ఎస్సీకాలనీలోని


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, మేయర్ పీలా శ్రీనివాసరావు తదితరులు

అల్లిపురం మోడల్ స్కూల్ వద్ద ఆర్చి నిర్మాణానికి, 34వ వార్డులోని భూపేష్ నగర్‌లో సి.సి రోడ్లు, కాలువల నిర్మాణం, కొబ్బరితోట వద్ద ఆర్చి నిర్మాణానికి సుమారు రూ.39.79 లక్షల అంచనా వ్యయంతో జరిగే పనులకు ఎమ్మెల్యే, మేయర్‌లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, కూటమి నాయకులు బీశెట్టి వసంతలక్ష్మీ, గోపీకృష్ణ, ఆకుల రాజు, విల్లూరి చక్రవర్తి, వాసుపల్లి రామ్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. 36వ వార్డులో రూ.97 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు, మంథావారి వీధిలో కమ్యూనిటీ హాల్, ఆర్చ్, రంగిరీజువీధిలో అరుంధతి కమ్యూనిటీ హాల్, సున్నపు వీధిలో ఆర్చి నిర్మాణానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ, మేయర్ పీల శ్రీనివాసరావు, కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్ శంకుస్థాపన చేశారు. మాసిపోగు రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

21 నుంచి పాలీసెట్ కౌన్సెలింగ్

- ప్రభుత్వ కెమికల్, పాలిటెక్నిక్ కళాశాలల్లో నిర్వహణ
- 25 నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం
- జూలై 3న సీట్లు కేటాయింపు

కంచరపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : పాలీసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన నగరంలో గల ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లోని హెల్ప్‌లైన్ కేంద్రాల వద్ద నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్టు రెండు కళాశాలల ప్రిన్సిపాళ్లు కేవీ రమణ, .కె. నారాయణరావు వెల్లడించారు. కౌన్సెలింగ్ ప్రక్రియ షెడ్యూల్‌ను సాంకేతిక శాఖ విడుదల చేయడంతో అధికారులు ధ్రువపత్రాల పరిశీలనకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ

తేది	కెమికల్ కళాశాల	ప్రభుత్వ పాలిటెక్నిక్
జూన్ 21	మొదటి ర్యాంకు-7500	7501-15000
జూన్ 22	15001-23500	23501-32000
జూన్ 23	32001-41000	41001-50000
జూన్ 24	50001-59000	59001-68000
జూన్ 25	68001-77000	77001-86000
జూన్ 26	86001-95000	95001-104000
జూన్ 27	104001-112000	112001-120000
జూన్ 28	120001-127000	127001-లాస్ట్ ర్యాంకు

నెల 21న కౌన్సెలింగ్ ప్రారంభించి 28 వరకు ధ్రువపత్రాలను పరిశీలిస్తారు. ఏయే ర్యాంకుల వారు ఎక్కడికి హాజరుకావాలి, ఏయే పత్రాలు తీసుకురావాలన్నది తెలిపారు.

ఫీజు వివరాలు, తీసుకురావాల్సిన పత్రాలు

కౌన్సెలింగ్‌కు హాజరయ్యే వారు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి. ఓసీ/బీసీలు రూ.700, ఎస్సీ/ఎస్టీలు రూ.250 చెల్లించాలి. కౌన్సెలింగ్‌కు ఒక రోజు ముందు చెల్లించవచ్చు. హాల్ టిక్కెట్, ర్యాంకు కార్డు, పదో తరగతి మార్కుల జాబితా, 4 నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, టీసీ, కుల, నివాస, ఆదాయ ధ్రువపత్రాలు తీసుకురావాలి.

విజయవాడలో ప్రత్యేక కేటగిరీ అభ్యర్థులకు..

ప్రత్యేక కేటగిరీ అభ్యర్థులు, దివ్యాంగులు, ఎన్‌సీసీ, క్యాప్, ఆంగ్లో ఇండియన్స్, స్పోర్ట్స్ & గైడ్స్ అభ్యర్థులకు నిర్దేశిత ర్యాంకులు, తేదీల ప్రకారం విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మాత్రమే ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుంది.

వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి..

ధ్రువపత్రాల పరిశీలన చేయించుకున్న అభ్యర్థులు మొదటి ర్యాంకు నుంచి 50 వేలు ర్యాంకు వరకు ఈనెల 25, 26 తేదీల్లోను వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. 27, 28 తేదీల్లో 50001 నుంచి 90 వేలు ర్యాంకు వరకు గల అభ్యర్థులు, 29, 30 తేదీల్లో 90001 నుంచి చివరి ర్యాంకు వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. జూలై ఒకటో తేదీన ఆప్షన్లలో మార్పులు/చేర్పులు చేసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. జూలై 3న సీట్లు కేటాయిస్తారు.

నీట్ ఫలితాల్లో ఎసెంట్ విజయకేతనం

డాబాగార్డెన్స్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నీట్-2025 ఫలితాలు ఎసెంట్ విశిష్టతకు నిదర్శనంగా నిలిచాయని డైరెక్టర్ ఎం.వి.ఆర్.మురళీకృష్ణ తెలిపారు. ఈ ఫలితాల్లో మద్రపు తులసీ భార్గవ్‌రామ్ కేటగిరీ 55వ ర్యాంకు, ఓపెన్ కేటగిరీలో 211వ ర్యాంక్ సాధించారని తెలిపారు. ఎస్.ఇంద్రావతి 402, కాండ్రేగుల అనూష 905, పి.విల్సాన్ 1582, సీహెచ్.దామోదరరావు1742, చౌదరి ప్రేమ్‌కుమార్ 1782, డి.హన్సిక 2171, ఎం.ప్రవల్లిక 2742, వెంకటసాయికృష్ణ 2956 ర్యాంకులు వచ్చాయన్నారు. ఎసెంట్ విద్యార్థులు అన్ని కేటగిరీలలో ఫలితాలు సాధించారన్నారు. మొట్టమొదటి బ్యాచ్‌లోని అతి తక్కువ మంది విద్యార్థుల నుంచి ఎక్కువ ర్యాంకులు సాధించగలరని నిరూపించామన్నారు. ఒకే ఒక్క క్యాంపస్ నుంచి నీట్‌లో 100 మంది మంచి ర్యాంకులు సాధించారన్నారు. దీనికి వెనుక తమ డైరెక్టర్లు, అధ్యాపక బృందం కృషి, పట్టుదల ఉన్నాయన్నారు. ప్రతీ విద్యార్థిలో ప్రతిభను వెలికితీసి ఇటువంటి అద్భుత విజయాలు సాధించడం ఎసెంట్‌కు ఆనవాయితీగా మారిందన్నారు.


భార్గవ్‌రామ్‌ను అభినందిస్తున్న డైరెక్టర్ మురళీకృష్ణ

శ్రీవిశ్వ విద్యార్థుల విజయభేరి


నీట్‌లో ప్రతిభ చూపిన శ్రీవిశ్వ విద్యార్థులు

సీతంపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నీట్ ఫలితాల్లో శ్రీవిశ్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించారు. వివిధ కేటగిరీలలో గుంటుకు గురుచరణ్ 207వ ర్యాంకు, జామి గిరిజ 425, డి.అజయ్ 1,865, ఎ.లక్ష్మీరాజు 2,228, ఎస్.హర్షవర్ధన్ 2,856, డి.వివేక్ 3,260, టి.కావ్య ప్రవల్లిక 5,180వ ర్యాంకు సాధించారు. వెయ్యిలోపు ర్యాంకు ఇద్దరు, అయిదువేల లోపు 8 మంది, పదివేల లోపు 16 మంది ఘనత సాధించారు. దాదాపు 131 మంది విద్యార్థులు నీట్‌లో సీటు పొందే ర్యాంకులు తెచ్చుకున్నట్లు కళాశాల డైరెక్టర్ పి.సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీవిశ్వ విద్యా సంస్థల చైర్మన్ కె.ధర్మరాజు పాల్గొని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బందిని అభినందించారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

సీతమ్మధార, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): సీతమ్మధార బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లో గల ఉత్తర నియోజకవర్గం బీజేపీ కార్యాలయంలో పలువురు దరఖాస్తుదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు శనివారం అందచేశారు. పీఎస్ఎన్ వర్మ చిన్నకొండేపూడి రూ.3.5 లక్షలు, సాయిచరణ్ ప్రకాష్ రూ.2 లక్షలు, కోయిలాడ పద్మావతికి రూ.30 వేలు, మాణిక్యరావు రూ.60 వేలు, కె.అలివేలు మంగదేవి రూ.70 వేలు, స్వామిరెడ్డి రాజేశ్వరి 75,090 మొత్తాలకు చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలో ఎవరైనా అనారోగ్యం పాలైతే ఆసుపత్రికి సంబంధించిన ఒరిజనల్ బిల్లులు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, శ్యామల దీపిక, జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ఉషాకిరణ్, కన్వీనర్ సురేష్‌బాబు, పలు వార్డుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుకున్న దరఖాస్తుదారులతో ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, పరశురామరాజు తదితరులు

సింహాచలంలో గోడ కూలిన ఘటనపై మరో ఇద్దరికి నోటీసులు

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): సింహాచలంలో చందనోత్సవం నాడు గోడ కూలి ఏడుగురు మరణించిన ఘటనలో పోలీసులు కనక మహాలక్ష్మి దేవస్థానంలో ఈఈగా పనిచేస్తున్న సీహెచ్.రమణ, డీఈ నాగేశ్వరరావులకు కూడా నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. వారిద్దరూ ఆ రోజు కొండపై విధుల్లో ఉన్నారు. తాజాగా గోపాలపట్నం పోలీసులు సింహాచలం కొండపైకి వచ్చి పలువురు సిబ్బందితో మాట్లాడి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేసుకున్నారు. ఈ కేసులో ప్రభుత్వం దేవస్థానం ఈఓ సహ మరో నలుగురు ఇంజనీర్లను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.

రైల్వే స్టేషన్‌లో గంజాయి పట్టివేత

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది శనివారం ప్లాట్‌ఫామ్‌లపై తనిఖీలు చేస్తున్న సమయంలో తమిళనాడుకు చెందిన అలమీన్, అజిత్ అయ్యప్పన్ అనే ఇద్దరు భువనేశ్వర్ నుంచి గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డారని, వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామని రైల్వే పోలీసులు తెలిపారు. వారి నుంచి 11 కిలోల గంజాయి సంచులను స్వాధీనం చేసుకున్నారు.

వృత్తి నైపుణ్యంతోనే గుర్తింపు


జస్టిస్ రవిని సత్కరిస్తున్న వీసీ ప్రొఫెసర్ సూర్యప్రకాశరావు తదితరులు

సబ్బవరం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : వృత్తి నైపుణ్యంతోనే న్యాయవాదులు గుర్తింపు పొందగలరని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి అన్నారు. ఇక్కడి దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్, డీఎస్ఎన్ఎల్‌యూ ఆధ్వర్యంలో లీగల్ ఓరియంటేషన్ ప్రోగ్రాం శనివారం ముగిసిన సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో జస్టిస్ రవి ముఖ్య అతిథిగా ప్రసంగించారు. న్యాయవాద వృత్తిలో రాణించేందుకు అవసరమైన లక్షణాలను సమగ్రంగా వివరించారు. నీతి, నైతికత వృత్తిలో ఎదుగుదలకు ఎంతో అవసరమన్నారు. కొత్తగా వృత్తిలోకి అడుగుపెడుతున్న యువ న్యాయవాదులకు ఓపిక, సహనం ఉండాలని సూచించారు. సీనియర్ న్యాయవాదులను తరచూ కలుస్తూ వారి సలహాలు, సూచనలు తీసుకుంటే సొంతంగానే ఎదగవచ్చునన్నారు. అనంతరం వర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథ్‌రెడ్డి, బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సిరపురపు కృష్ణమోహన్ తదితరులు ఆయనను ఘనంగా సత్కరించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏపీ సభ్యులు ఆలూరి రామిరెడ్డి, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలిగినీడి చిదంబరం, బార్ కౌన్సిల్ విశాఖపట్నం సభ్యులు పి.నరసింగరావు, గంటా రామారావు, కీర్తి రామ జోగేశ్వరరావు పాల్గొన్నారు.

సమాచార శాఖ ఉప సంచాలకులుగా రమేష్


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న డీడీ రమేష్

మహారాణిపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): సమాచార పౌర సంబంధాల శాఖ, విశాఖపట్నం ఉప సంచాలకులు (పూర్తి అదనపు బాధ్యతలు)గా డి.రమేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటి వరకు విజయనగరంలో ఏడీగా సేవలందించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో విశాఖపట్నంలోని ఎస్ఐసీ (రాష్ట్ర సమాచారం కేంద్రం) ఏడీగా విచ్చేసిన ఆయన విశాఖపట్నం, సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఉప సంచాలకులుగా శుక్రవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. సంబంధిత పత్రాలపై సంతకాలు చేశారు. శనివారం ఉదయం కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్‌లను వారి ఛాంబర్లలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. రమేష్ నియామకం పట్ల సమాచార శాఖ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

అర్ధరాత్రి వరకు టీచర్ల బదిలీ కౌన్సెలింగ్

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన జడ్పీ వేదికగా శనివారం చివరి రోజు ఎస్జీటీ కౌన్సెలింగ్ అర్ధరాత్రి దాటిన తరువాత ముగిసింది. శనివారం ఉదయం సీనియార్టీ జాబితాలో 1601 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు వేగంగా సాగిన ఈ ప్రక్రియ తరువాత పలు సాంకేతిక సమస్యలతో చాలాసేపు నిలిచిపోయింది. దీంతో కౌన్సెలింగ్ కోసం వచ్చిన టీచర్లు నిరీక్షించాల్సి వచ్చింది. ఆ తరువాత మళ్లీ కౌన్సెలింగ్ ప్రారంభించారు. దీంతో అర్ధరాత్రి దాటిన తరువాత కూడా కొనసాగింది. శనివారంతో పూర్తిచేయాలన్న లక్ష్యంతో చేపట్టిన కౌన్సెలింగ్‌లో జాప్యం జరగడంతో టీచర్లు ఇబ్బందిపడ్డారు.

'గ్రంథాలయాల పునర్వికాసానికి ఉద్యమించాలి'



పౌర గ్రంథాలయంలో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తలు

సీతంపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాల పునర్వికాసానికి ఉద్యమించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ద్వారకానగర్‌లోని పౌరగ్రంథాలయంలో శనివారం మేధోమథనం పేరిట రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. విభిన్న రంగాల మేధావులు పాల్గొని గ్రంథాలయాల దిశ, దశ, ప్రజల కర్తవ్యం అన్న అంశంపై అభిప్రాయాలు, సూచనలు, భవిష్యత్తు కార్యాచరణను నిర్దేశించారు. సభకు అధ్యక్షత వహించిన ద్రవిడ విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కె.ఎస్.చలం మాట్లాడుతూ తెలుగులో పుస్తక ముద్రణలు తగ్గిపోయాయన్నారు. ఇందులో ప్రభుత్వ లోపమే కాదు.. మన లోపమూ ఉందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి, ప్రజలను సమాయత్తం చేయవలసిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక సమన్వయకర్త, కన్వీనర్ వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ గ్రంథాలయాలు నిస్తేజంగా ఉంటే సమాజానికి నష్టమని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం పూర్వ డీన్ ఆచార్య హెచ్.లజపతిరాయ్, దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ వ్యవస్థాపక వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.సత్యనారాయణ, ఆచార్య రొక్కం సుదర్శన్, ఎడిటర్ ఎంవీఎస్ శర్మ, రైటర్స్ అకాడమీ చైర్మన్ రమణమూర్తి, జర్నలిస్టు నల్లి ధర్మారావు, డాక్టర్ డి.వి.సూర్యారావు, బి.ఎల్ నారాయణ, ఎడిటర్ శిరేల సన్యాసిరావు, కె.నరసింహం, మేడా మస్తాన్ రెడ్డి, బద్రి కూర్మారావు, డాక్టర్ జైపాల్, జయదేవ హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీచ్‌రోడ్డులో 268 కంపార్టుమెంట్లు

(1వ పేజీ తరువాయి)

వివరించారు. కేంద్రం నుంచి సుమారు రెండున్నర లక్షల మ్యాట్లు, టీషర్టులు నగరానికి చేరుకున్నాయని, వాటిని ఏయూలో భద్రపరిచామని కలెక్టర్ తెలిపారు. మిగిలినవి త్వరలో రానున్నాయన్నారు. ఈనెల 20వ తేదీ ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో 25 వేల మంది గిరిజన యువతతో సూర్యనమస్కారాలు నిర్వహించనున్నట్టు వివరించారు. ఇది కూడా ఒక రికార్డుగా నమోదుకానున్నదన్నారు. వారంతా 21వ తేదీ ఉదయం ఏయూలో యోగా ప్రదర్శనలో పాల్గొంటారన్నారు. యోగా దినోత్సవంలో ప్రధాన వేదిక ఆర్కే బీచ్‌రోడ్డులో ఏర్పాటుచేస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, ఇతర ప్రముఖులు ఆశీనులయ్యే ప్రధాన వేదిక ముందు వరుసలో నేవీకి చెందిన అధికారులు, ఇతర సిబ్బంది ఉంటారని వివరించారు.

నీట్‌లో మెరిశారు

(1వ పేజీ తరువాయి)

చేసుకున్నారు. ఓపెన్ కేటగిరీలో డి.సూర్యచరణ్‌కు 59వ ర్యాంకు, పి.అవినాష్ 64, ఎర్రా సమీర్ కుమార్ 70, కె.నిధి 116, జి.గురుచరణ్ 207, టి.శ్రీనిధి 238, డి.జాహ్నవి 358, జామి గిరిజ 425, ఎం.జయదీప్ 672వ ర్యాంకు, జి.లక్ష్మీచరణ్ 875వ ర్యాంకు సాధించారు. వివిధ కేటగిరీల్లో చూస్తే 402, 905, 1582, 1742, 1782, 2190, 2742, 2956 ర్యాంకులు లభించాయి. నగరంలో శ్రీచైతన్య, నారాయణ, శ్రీవిశ్వ, అసెంట్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారు. ఓపెన్ కేటగిరీలో 1000లోపు ర్యాంకర్లకు ఎయిమ్స్, ఇతర ప్రముఖ వైద్య కళాశాలల్లో సీట్లు లభించనున్నాయి.

చిన్నతనం నుంచి డాక్టర్ కావాలని కోరిక

- 59వ ర్యాంకర్ సూర్యచరణ్

పాయకరావుపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): తనకు చిన్నతనం నుంచి డాక్టర్ కావాలనే కోరిక ఉండేదని జాతీయ స్థాయిలో జనరల్ కేటగిరీలో 59వ ర్యాంకు సాధించిన దేశిన సూర్యచరణ్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపాడు. కాకినాడ జిల్లా బెండపూడి గ్రామం తమ స్వస్థలమని, తండ్రి ప్రసాద్ రైతు అని, తల్లి వాణి గృహిణి అని తెలిపాడు. అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం కొర్నుప్రోలు గ్రామంలో గల అమ్మమ్మ ఇంట్లో ఉండి ఒకటి నుంచి 4వ తరగతి వరకు గాంధీ మోడల్ స్కూల్లో చదువుకున్నానన్నాడు. అనంతరం తల్లిదండ్రులు పాయకరావుపేట వచ్చేయడంతో 5 నుంచి 10వ తరగతి వరకూ శ్రీప్రకాష్ విద్యాసంస్థల్లో చదువుకున్నానన్నాడు. ఇంటర్ విశాఖపట్నంలోని నారాయణ విద్యా సంస్థల్లో చదివానని, ఢిల్లీ ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్‌లో చేరడం తన లక్ష్యమన్నాడు. తదుపరి న్యూరాలజిస్టు కావాలనుందని తెలిపాడు.

నాన్నకు ప్రేమతో...

(1వ పేజీ తరువాయి)

తొలిసారి 1910లో ఫాదర్స్ డేను నిర్వహించారు. అమెరికాకు చెందిన సోనోరా స్మార్ట్ డాడ్ అనే మహిళ తన తండ్రి గౌరవార్థం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం వందకుపైగా దేశాల్లో ఫాదర్స్ డే వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేకమైన రోజున పిల్లలు తమ తండ్రితో ఎక్కువ సమయం గడపడం, విలువైన బహుమతులను అందించడం ద్వారా వారిని ఆనందంగా ఉంచే ప్రయత్నం చేస్తుంటారు.

తండ్రి త్యాగాన్ని గుర్తించాలి

పిల్లల శ్రేయస్సు కోసం నిరంతరం తండ్రి ఎంతగానో పరితపిస్తుంటాడు. శ్రమిస్తుంటాడు. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్ర ఎంతో ఉంటుంది. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి. తండ్రికి గౌరవాన్ని ఇవ్వడంతో పాటు వారి త్యాగాలను గుర్తించాలి.

ఇలా చేయండి..

ప్రతిరోజూ ఎంతో కొంత సమయం తండ్రితో గడిపేందుకు యత్నించాలి. దూరంగా ఉంటే వారితో రోజుకు ఒకసారైనా ఫోన్‌లో మాట్లాడాలి. ఆరోగ్యం గురించి వాకబు చేయాలి. హెల్త్ బీమా వంటివి తీసుకుని వారి ఆరోగ్యానికి రక్షణ కవచాన్ని ఏర్పాటుచేయాలి. ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి. చివరి దశలో కంటికి రెప్పలా చూసుకుంటూ ముందుకుసాగాలి.

నిబంధనలు పాటించకపోతే ప్రమాదం

(1వ పేజీ తరువాయి)

ఇవేవీ ప్రశ్నించకపోవడం గమనార్హం.

ఫార్మా ప్రతినిధులతో సమావేశం

ప్రమాద స్థలం పరిశీలన పూర్తయిన తరువాత ఏపీపీసీబీ చైర్మన్ కృష్ణయ్య రాంకీ ఫార్మా సిటీలో కంపెనీల ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫార్మా కంపెనీలలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని, చాలామంది మరణిస్తున్నారని, వీటిని నిరోధించడానికి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి కంపెనీ తరచూ సేఫ్టీ ఆడిట్, మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. ఉద్యోగులకు భద్రత నియమాలు, ప్రాసెసింగ్ దశలో వ్యవహరించే తీరుపై నిరంతర శిక్షణ ఇవ్వాలన్నారు. అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పర్సనల్ ప్రొటెక్టివ్ కిట్లు ధరించేలా చూడాలన్నారు. సిబ్బంది భద్రత పూర్తిగా యాజమాన్యమే తీసుకోవాలన్నారు. ప్రమాదకరమైన ఉత్పత్తుల తయారీ నైపుణ్యం కలిగిన వారి పర్యవేక్షణలోనే జరగాలన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించేందుకు నిరంతరం విజిలెన్స్ విభాగం పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ప్రసాదరావు, ఫ్యాక్టరీస్ జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శివశంకరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంటులో రెండో విడత వీఆర్ఎస్!

(1వ పేజీ తరువాయి)

ప్రస్తుతం ప్లాంటులో ఉన్న పర్మనెంట్ ఉద్యోగులను మరింత తగ్గించేందుకుగాను మార్గదర్శకాలను విడుదల చేసింది. అధికారులకు, కార్మికులకూ ఈ పథకం వరిస్తుంది. సంస్థలో 15 ఏళ్ల సర్వీసును పూర్తి చేసుకుని, 45 ఏళ్లు దాటినవారు ఇందుకు అర్హులుగా పేర్కొంది. గుజరాత్ మోడల్ ప్రకారం సంస్థలో ఇప్పటికే పూర్తిచేసుకున్న సర్వీసుకు ఏడాదికి 35 రోజుల వేతనం (బేసిక్ ప్లస్ డీఏ), మిగిలి ఉన్న సర్వీసుకు ఏడాదికి 25 రోజుల వేతనాన్ని చెల్లించనున్నారు. పదవీ విరమణ సమయంలో చెల్లించే పీఎఫ్, గ్రాట్యుటీ, ఈఎల్ ఎన్‌క్యాష్‌మెంట్, పోస్టు మెడికల్, హోమ్ టౌన్ ట్రావెలింగ్ అలవెన్స్ వంటివి చెల్లిస్తారు. కాగా చార్టర్డ్ అకౌంటెంట్స్, కంపెనీ సెక్రటరీలు, మెడికల్ స్పెషలిస్టు, బాయిలర్ ఆపరేటర్స్, మైనింగ్ ఇంజనీర్లు ఈ పథకానికి అర్హులు కారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఈపీఎస్ఎస్ పోర్టల్‌లో పొందుపరిచారు. ఆసక్తి గలవారు జూలై 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే ఉపసంహరణకు జూలై 18వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు.


టైమింగ్ బోర్డును ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ఆర్టీసీ బస్సు టైమింగ్ బోర్డుల ఏర్పాటు

కూర్మన్నపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): స్టీల్ సిటీ డిపో నుంచి వడ్లపూడి, తిరుమలనగర్, కణితి, సిద్ధార్థ నగర్ జంక్షన్, ఎంవీవీఎంకే పార్కు జంక్షన్, పకీరుతక్యా, వుడా నగర్, రాజీవ్ నగర్ జంక్షన్లలో ఆర్టీసీ బస్ టైమింగ్ బోర్డులను శనివారం తిరుమలనగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు జి.విశ్వేశ్వరరావు, పరమానందం మాట్లాడుతూ ఇటీవల 'అక్షరం అండగా' పేరిట 'ఆంధ్రజ్యోతి' నిర్వహించిన కార్యక్రమం ద్వారా ఈ ప్రాంతానికి ఆర్టీసీ అధికారులు బస్సు సదుపాయాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ బస్సును 86, 87 వార్డులకు చెందిన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సన్యాసిరావు, పరమేశ్వరరావు, వసంతరెడ్డి, ఇజ్రాయల్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ

పెదగంట్యాడ, జూన్ 14(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 76వ వార్డులో పనిచేస్తున్న ప్రజారోగ్యశాఖ కార్మికులకు నిత్యావసరకులు వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ గంధం శ్రీనివాసరావు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 45 మంది పారిశుధ్య కార్మికులకు సబ్బులు, కొబ్బరినూనె ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని ప్రజలు ఆరోగ్యం కోసం పని చేసే పారిశుధ్య కార్మికులకు అవసరమైన వస్తువులను జీవీఎంసీ అందజేస్తోందని అన్నారు. కార్మికులు వీటిని తమ వ్యక్తిగత పరిశుభ్రతకు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ తాతారావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్టీల్‌ప్లాంట్ సెక్టర్-5లో సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేడ్కర్ వెల్ఫేర్ సెంటర్‌లో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రముఖ వైద్యుడు డాక్టర్ రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత ఏడేళ్లుగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాలను నిర్వహించడం, రక్త దానం చేసేందుకు ఉక్కు కార్మికులు అధిక సంఖ్యలో ముందుకు రావడం అభినందనీయమన్నారు. డాక్టర్ సారంగి, సీఐటీయూ నాయకులు జె.అయోధ్యరామ్, ఎన్.రామారావు, యు.రామస్వామి, వి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

పెందుర్తి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): యోగా చేయడం వల్ల శారీకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని మాజీ జెడ్పీటీసీ రెడ్డి నారాయణరావు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాంపురంలోని జెడ్పీ పాఠశాలలో యోగాభ్యాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **డ్రాగన్ 3డి** : జగదాంబ
- **బల్లెరినా** : రమాదేవి
- **గేంబ్లర్స్** : శారద
- **థగ్ లైఫ్** : మెలోడి, సంగం, కామేశ్వరి, శ్రీరామా, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం) అరుణ (పెదగంట్యాడ)
- **భైరవం**: శ్రీకన్య, శరత్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక)
- **సింగిల్** : గోకుల్, మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **శుభం**: శ్రీకన్య, కిన్నెర, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), గణేష్ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 24, వంకాయలు (తెలుపు) 32, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 18, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 34, బీరకాయలు 32, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 36, క్యాబేజీ 18, క్యారెట్ 40 దొండకాయలు 20, బంగాళదుంపలు 19, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 54, అల్లం (పాతది)52, బరబాటి 30, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 70, బద్దచిక్కుడు 50, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 80, కీరదోస 30, క్యాప్సికమ్ 68, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 30, కంద 56, దేముడు చిక్కుడు 56, కూర పెండలం 26, బ్రకోలి 45, నూల్‌కోల్ 34, గోరుచిక్కుడు 38, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 20, కర్రపెండలం 18, మామిడిఅల్లం 56, బొప్పాయి 30, బూడిద గుమ్మడికాయ 20, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	83
లైవ్ ధర	103
విత్ స్కిన్	176
స్కిన్‌లెస్	186

వరుణ్ మోటార్స్ బ్రాంచి మేనేజర్, క్యాషియర్ అరెస్టు

గాజువాక, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వరుణ్ మోటార్స్ సంస్థలో పని చేస్తూ సంస్థకు చెందిన పాత ద్విచక్ర వాహనాల విక్రయాల్లో అక్రమ లావాదేవీలకు పాల్పడిన చోడవరం బ్రాంచి మేనేజర్ సేనాపతి రవికృష్ణ, క్యాషియర్ విస్సారపు కొండారావులను శనివారం గాజువాక పోలీసులు అరెస్టు చేశారు. సీఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రవికృష్ణ చోడవరం బ్రాంచి మేనేజర్‌గా పనిచేసినప్పుడు 2020 నుంచి 2025 మధ్య కాలంలో సుమారు 400 పాత ద్విచక్ర వాహనాలకు సంబంధించి డెలివరీ రశీదులను ఫోర్జరీ చేసి విక్రయించి అక్రమ లావాదేవీలకు పాల్పడినట్టు పోలీసుల విచారణలో వెల్లడించాడు. ఇందులో కొండారావు కూడా కీలకంగా వ్యవహరించినట్టు తేలింది. కాగా ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా ఉన్న వరుణ్ బజాజ్ బ్రాంచిలలో ఆర్థిక మోసాలు జరిగినట్టు వరుణ్ సంస్థ ప్రతినిధులు గతంలో గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి అప్పట్లో కొంతమందిని అరెస్టు చేయగా, తాజాగా పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను గాజువాక ప్రాంతంలో సీఐ పార్థసారథి అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.


ఎస్.రవికృష్ణ, విస్సారపు కొండారావు (ఫైల్)

ఆర్టీసీ కాంప్లెక్సులో యోగాంధ్ర రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్‌ల ఏర్పాటు

ద్వారకాబస్‌స్టేషన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ద్వారకా కాంప్లెక్సులో పదిచోట్ల యోగాంధ్ర రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేశారు. ప్రయాణికుల ఇన్ గేట్, అవుట్ గేట్, టికెట్ల కౌంటర్, రిజర్వేషన్ కౌంటర్ల వద్ద, ప్రయాణికులు వేచివుండే కారిడార్, భోజన హోటల్ గేటు వద్ద, ఆర్-కార్యాలయం, లాజిస్టిక్స్ ప్రధాన కార్యాలయం, పార్శిల్ డెలివరీ గొడౌన్, స్టాల్స్, తదితర చోట్ల వీటిని ఏర్పాటు చేశారు. శనివారం వీటిని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు ప్రారంభించారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేశారు. ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉండే ద్వారకా కాంప్లెక్సులో క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయడం వల్ల ఎక్కువ మంది రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంటుందని వీటిని ఏర్పాటు చేసినట్టు రీజనల్ మేనేజర్ తెలిపారు. అలాగే మద్దిలపాలెం, వాల్తేరు, విశాఖపట్నం, గాజువాక, సింహాచలం, స్టీల్ సిటీ, మధురవాడ డిపోలతో పాటు ఎంవీపీ కాలనీ కాంప్లెక్సులోనూ క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి క్యూఆర్ కోడ్ వద్ద ఒక ఉద్యోగిని ఏర్పాటు చేసి ఎలా రిజిస్ట్రేషన్ చేయాలో ప్రయాణికులకు వివరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ద్వారకా బస్‌స్టేషన్ మేనేజర్ పీబీఎంకే రాజు, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


క్యూఆర్ కోడ్‌ను ప్రారంభించిన ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు

నీట్ ఫలితాల్లో 'నారాయణ' విజయకేతనం

సిరిపురం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నీట్-2025 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు మరోసారి విజయకేతనం ఎగురవేసినట్టు సంస్థ డీజీఎం డి.హనుమంతరావు తెలిపారు. నీట్-2025 ఆలిండియా ఫలితాలకు సంబంధించి వివిధ కేటగిరిల్లో నగరానికి చెందిన నారాయణ విద్యార్థులు 17, 45, 232, 294, 532, 585, 979, 996, తదితర ర్యాంకులతో పాటు ఓపెన్ కేటగిరిలో వందలోపు రెండు ర్యాంకులను సాధించారన్నారు. దేశిన సూర్యచరణ్ 59, యర్రా సమీర్‌కుమార్ 70వ ర్యాంకులను సాధించారన్నారు. ఈ ర్యాంకులను వారు సాధించడం వెనుక అధ్యాపకుల కృషి ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను డీజీఎం డి.హనుమంతరావు, డీన్స్, ప్రిన్సిపాళ్లు అభినందించారు.



ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో డీజీఎం డి.హనుమంతరావు, తదితరులు

సత్తా చాటిన 'శ్రీచైతన్య' విద్యార్థులు


ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో ఏజీఎం కేవీ రమణ, తదితరులు

మద్దిలపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నీట్-2005 ఫలితాల్లో శ్రీచైతన్య ఉత్తరాంధ్ర విద్యార్థులు సత్తా చాటారు. జాతీయ స్థాయిలో అత్యున్నత ర్యాంకులు సాధించారు. ఓపెన్ కేటగిరిలో పి.అవినాశ్ 64వ ర్యాంకు, కె.నిధి 116, టి.శ్రీనిధి 238, డి.జాహ్నవి 358, ఎం.జయదీప్ 672, జి.లక్ష్మీచరణ్ 875వ ర్యాంకులను సాధించారు. విశాఖ శ్రీచైతన్య మెడికల్ అకాడమీకి చెందిన 368 మందికి పైగా విద్యార్థులు మెడికల్ సీట్లు పొందగలిగే ర్యాంకులతో విజయదుంధుబి మోగించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల ఉత్తరాంధ్ర ఏజీఎం కేవీ రమణ, ఎగ్జిక్యూటివ్ డీన్లు కె.బంగారుబాబు, ఎస్.రఘుకుమార్, వి.వాసుబాబులు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల నిరసన

ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన

సింధియా, జూన్ 14, (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 40వ వార్డు పరిధి ఏకేసీ కాలనీలో గల ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు తాగునీటి సమస్యపై శనివారం ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. గత రెండు నెలలుగా నీటి సమస్యతో అల్లాడుతున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో పలు ఇళ్లకు నీటి సరఫరా కావడం లేదని, దీంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. తాగునీటి పైపు లైన్ పూర్తిగా పాడైపోవడంతో తమకు నీరు సరఫరా కావడం లేదని వారు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిందిగా పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా వారు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాడైపోయిన పైపు లైన్లకు వెంటనే మరమ్మతులు చేయించి సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని వారు కోరుతున్నారు.

రేపటి నుంచి అఖిలపక్ష కార్మిక సంఘాల నిరసన

స్టీల్ ప్లాంటును విక్రయించబోమని ప్రధాని ప్రకటన చేయాలని డిమాండ్

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు జిల్లాలో అఖిలపక్ష కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమాలను చేపడతాయని జేఏసీ చైర్మన్ జగ్గునాయుడు తెలిపారు. సీఐయూటీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న విశాఖ వస్తున్న ప్రధాని మోదీ స్టీల్‌ప్లాంటును విక్రయించబోమని ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ తాము నిరసనలు చేపడుతున్నామన్నారు. స్టీల్ ప్లాంటులో తొలగించిన 4 వేల మంది కార్మికులను తిరిగి తీసుకోవాలన్నారు. సోమవారం జిల్లాలోని జాతీయ రహదారి, ప్రధాన జంక్షన్లు, పరిశ్రమల గేట్లు, కార్మికులు పనిచేసే ప్రదేశాల్లో నిరసన ప్రదర్శనలను చేపడతామన్నారు. సమావేశంలో జేఏసీ ఉపాధ్యక్షులు నాగభూషణం, మన్మథరావులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులకు ఉద్యోగాలు

అగనంపూడి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ చదువుతున్న ఐదుగురు విద్యార్థినులు ప్రముఖ కంపెనీ టీసీఎస్‌లో రూ6.2 లక్షల వార్షిక వేతనంతో కూడిన ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ అరుంధతి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారిని ఆమె అభినందించారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

కూర్మన్నపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 88వ వార్డు పరిధి బీసీ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న సర్వసిద్ధి నూకాలమ్మకు వైద్యఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.1,53,000 చెక్కును కార్పొరేటర్ ముత్యాలనాయుడు అందజేశారు.

వృద్ధులకు గొడుగుల పంపిణీ

అగనంపూడి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక సత్రం జంక్షన్‌లో మహాత్మాగాంధీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పితృ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు, యాచకులకు సంస్థ అధ్యక్షుడు చిత్తా రామారావు, బొర్రమాంబ పారాయణ సేవా సమితి ప్రతినిధి శోభారాణి పంపిణీ చేశారు.


డిప్యూటి మేయర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న టీడీపీ నాయకులు

యారాడ సమస్యల పరిష్కారానికి వినతి

మల్కాపురం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 64వ వార్డు పరిధి యారాడ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ గ్రామ టీడీపీ నాయకులు డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డికి శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందరర్భంగా యారాడ పర్యాటక కేంద్రం నుంచి దుర్గాలమ్మ గుడి వరకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ముంపు నివారణకు చర్యలు

గోపాలపట్నం, జూన్ 14(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం గ్రామంలోని లోతట్టు ప్రాంతాలను వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్ శనివారం పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో లోత ట్టు ప్రాంతాలు ముంపునకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక రైతులతో చర్చించారు. వర్షం కురిస్తే కొత్తపాలెం గ్రామం జలమయం అవుతోంది. ఈ క్రమంలో ఆ ప్రాంతపు గెడ్డల్లో పూడికతీత పనులు చేపట్టి వరది నీరు సజావుగా ప్రవహించే చర్యలుతీసుకోవాలని జీవీఎంసీ సిబ్బందిని ఆదేశించారు.

వాకర్స్ ఆధ్వర్యంలో యోగాసనాలు

కూర్మన్నపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 86వ వార్డు పరిధి శాతవాహన నగర్‌లో ఆర్ఆర్ వాకర్స్ ఆధ్వర్యంలో శనివారం యోగా ఆవశ్యకతను వివరిస్తూ యోగాసనాలు వేశారు. గతనెల 21 నుంచి ఈ నెల 21 వరకు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని వాకర్స్ అధ్యక్షుడు బొండా ఎల్లాజీ తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఉపకరిస్తుందన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

» పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు

ఎన్.ఎ.డి.జంక్షన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధికి, సంక్షేమానికి, ఉపాధికి పెద్దపీట వేస్తోంది. అలాగే రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగిస్తోంది' అని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. శాంతినగర్‌లో వార్డు అధ్యక్షుడు వైటీఆర్ ఆధ్వర్యంలో ఏడాది సంబరాలు, నూతన కమిటీల పరిచయ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉన్నప్పటికీ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో 90శాతం నెరవేర్చిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ముఖ్యంగా తల్లికి వందనం పథకం కింద ఒకేరోజు రూ.10వేల కోట్లు తల్లుల ఖాతాల్లో వేయడం రాష్ట్ర చరిత్రలోనే తొలిసారని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో కుటుంబంలో ఒక్కరికే డబ్బులు వేసేవారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు కుటుంబంలో ఎంత మంది విద్యార్థులుంటే అంత మందికి డబ్బులు వేయడం కూటమి విశేషమని అన్నారు. నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. వార్డు అధ్యక్షుడు వైటీఆర్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో వార్డులో జరిగిన అవినీతిని బయటపెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు మౌర్యసింహ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


కూటమికి ఏడాది వేడుకలో మాట్లాడుతున్న పి.గణబాబు

ఈఎస్ఐ ఆస్పత్రికి వైద్య పరికరాలను అందజేసిన హెచ్ఎస్ఎల్

మల్కాపురం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్ఎస్ఎల్) సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈఎస్ఐ ఆస్పత్రికి అల్ట్రాసౌండ్ మిషన్, 20 ఏకో స్కాన్ పరికరాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా షిప్‌యార్డు సీఎండీ హేమంత్ ఖత్రీ మాట్లాడుతూ హెచ్ఎస్ఎల్ సామాజిక సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ఎల్ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు వందన ఖత్రీ, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి మోదకొండమ్మ ఉత్సవాలు

గోపాలపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఇందిరానగర్‌లో కొలువైన శ్రీ మోదకొండమ్మ ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమవుతాయి. ఈరోజు ఉదయం అమ్మవారి పుట్టబంగారంతీత కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయింత్రం నుంచి అమ్మవారి ఘటాలు ఊరేగిస్తారు. సోమవారం తొలేళ్ల ఉత్సవం, మంగళవారం అమ్మవారి ప్రధాన పండుగ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సింహాచలం రైల్వే స్టేషన్‌లో ప్రీపెయిడ్ ఆటో సేవలు

గోపాలపట్నం, జూన్ 14(ఆంధ్రజ్యోతి): సింహాచలం రైల్వే స్టేషన్ ఆవరణలోని త్వరలో ప్రీపెయిడ్ ఆటో సేవలు అందుబాటులోకి రానున్నాయి. దేవస్థానానికి దేశ నలమూలల నుంచి భక్తులు వస్తున్నారు. ఈ క్రమంలో స్టేషన్ నుంచి ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పించడానికి ప్రీపెయిడ్ ఆటో సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా రైల్వే స్టేషన్ ప్రాంగణంలో పోలీస్‌సబ్ కంట్రోల్ ఏర్పాటు చేశారు. త్వరలోనే ఆటో సేవలు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి.



రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీస్ సబ్ కంట్రోల్

మోతీలాల్ ఓస్వాల్ బీఎస్ఈ 1000 ఇండెక్స్ ఫండ్

మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ (ఎంఓఎంఎఫ్).. బీఎస్ఈ 1000 ఇండెక్స్ ఫండ్‌ను తీసుకువచ్చింది. ఇది ఓపెన్ ఎండెడ్ ఫండ్. దీని బీఎస్ఈ 1000 టీఆర్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్‌గా ఉండనుంది. ఈ ఇండెక్స్ ఫండ్‌లో లార్జ్, మిడ్, స్మాల్, మైక్రోక్యాప్ విభాగాలకు చెందిన కంపెనీలున్నాయి. ఈ ఫండ్ కనీస పెట్టుబడి రూ.500. సిప్ రూపంలో కూడా ఇన్వెస్ట్ చేయవచ్చు. ముగింపు తేదీ ఈ నెల 19.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



15వ తేదీ			
హైదరాబాద్	540	విజయవాడ	515
వరంగల్	542	గోదావరి	500
చిత్తూరు	613	విశాఖపట్నం	550
		దజను గుడ్లు రూ. 78	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	97	విజయవాడ	100
వరంగల్	97	గుంటూరు	103
కరీంనగర్	97	ఒంగోలు	103
మహబూబ్‌నగర్	97	చిత్తూరు	94
కర్నూలు	97	నెల్లూరు	99
విశాఖపట్నం	90	అనంతపురం	99
గోదావరి	100		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)



	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,01,680 ▲	93,200 ▲	1,20,000 ▲
విజయవాడ	1,00,300 ▲	97,500 ▲	1,10,000 ▲
విశాఖపట్నం	1,01,400 ▼	93,200 ▲	1,20,000 ▲
రాజమండ్రి	1,01,670 ▲	93,200 ▲	1,09,400 ▲
ప్రొద్దుటూరు	98,100 ▼	90,250 ▼	1,05,000 ▲
ముంబై	99,060 ▲	90,740 ▲	1,06,170 ▲

నేడు ఫాదర్స్ డే. ఈ సందర్భంగా మీ తండ్రికి ఏదైనా బహుమతి ఇవ్వాలనుకుంటున్నారా..? చిన్న పిల్లలిచ్చే చిరు కానుకైనా నాన్నకు కలిగే సంతోషం చెప్పలేనంత. టీనేజీలో ఉంటే.. డాడీ ఇచ్చే పాకెట్ మనీతో గిఫ్ట్ కొని ఆయన్ని సంబుర పెట్టవచ్చు. ఇప్పటికే ప్రయోజకులై, సంపాదిస్తుంటే మాత్రం కాస్త భిన్నంగా ఆలోచించండి. మీ జీవితానికి సుస్థిర బాట వేసిన నాన్న భవిష్యత్‌కు ఆర్థిక భరోసా కల్పించే కానుక అందించడం మేలు.



లవ్ యూ నాన్న



ఆరోగ్య బీమా

వయసుతో పాటు ఆరోగ్య సమస్యలూ పెరగడం సాధారణం. కానీ, ఈ రోజుల్లో వైద్యం చాలా ఖరీదైపోయింది. దేశంలో వైద్య ఖర్చులు ఏటా 14 శాతం చొప్పున పెరుగుతున్నాయని ఓ సర్వే వెల్లడించింది. ఈ ప్రత్యేక దినోత్సవం సందర్భంగా మీ నాన్న ఆరోగ్యానికి బీమాతో ధీమా కల్పించండి. మీ నాన్న పేరిట హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కొనుగోలు చేయడం మేలు. మీ తండ్రి గారికి ఇప్పటికే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలుంటే వాటికీ బీమా కవరేజీ లభించేలా పాలసీ తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ మీ తండ్రి వయసు 50-60 ఏళ్ల పైబడితే, క్యాన్సర్, గుండెపోటు వంటి తీవ్ర అనారోగ్యాల ఖర్చులకూ కవరేజీ కల్పించే క్రిటికల్ ఇల్‌నెస్ పాలసీని తీసుకోవడం మంచిది.

రిటైర్మెంట్ ప్లాన్

మీ నాన్నకు రిటైర్మెంట్ ప్లాన్ బహుమతిగా ఇవ్వండి. లేదా ఆయన పేరిట యూనిట్ లింక్డ్ పెన్షన్ ప్లాన్ (యూఎల్‌పీపీ)లో ఇన్వెస్ట్ చేయొచ్చు. సాధారణంగా ఈ పథకాలు ఈక్విటీలతో పాటు రుణపత్రాల్లోనూ పెట్టుబడులు పెడుతుంటాయి. కాబట్టి, దీర్ఘకాలంలో మంచి ప్రతిఫలాలు లభించే అవకాశం ఉంటుంది. ఈ పాలసీ గడువు ముగిశాక, పోగైన కార్పస్‌లో 60 శాతం వెనక్కి తీసుకొని, మిగతా సొమ్ముతో నెలవారీ పెన్షన్ లభించేలా ప్లాన్ చేయండి. తద్వారా మలి వయసులో మీ నాన్నకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించండి. అంతేకాదు, మన సగటు ఆయుష్షు 80 ఏళ్లకు పెరిగింది. కాబట్టి, రిటైర్మెంట్ తర్వాత 20-30 ఏళ్ల వరకు మీ నాన్నకు ప్రతినెలా ఖర్చులకు సరిపడా సొమ్ము చేతికందేలా దీర్ఘకాలిక వ్యూహంతో పెట్టుబడులు పెట్టండి.

పొదుపు పథకాలు

మీ తండ్రి పేరిట కొంత సొమ్మును ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయవచ్చు. ఒకవేళ సీనియర్ సిటిజన్ అయితే, అధిక వడ్డీ చెల్లించే పొదుపు పథకాలు చాలా అందుబాటులో ఉన్నాయి. బ్యాంకులు, పోస్టల్ డిపార్ట్‌మెంట్ వీరి కోసం ప్రత్యేక పథకాలను ఆఫర్ చేస్తున్నాయి. లేదంటే, ఏదైనా మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లోనూ పెట్టుబడులు పెట్టవచ్చు. క్రమానుగత పెట్టుబడి పథకాలు (సిప్) కూడా మంచి ప్రత్యామ్నాయం.

షేర్లు, సెక్యూరిటీలు

భవిష్యత్‌లో మంచి ప్రతిఫలాలు అందించేందుకు అవకాశాలున్న కంపెనీల షేర్లను కానుకగా ఇవ్వండి. ప్రభుత్వ సెక్యూరిటీల్లోనూ పెట్టుబడులు పెట్టవచ్చు. కొంత రిస్క్ తీసుకోగలిగితే, మంచి రేటింగ్ కలిగిన కార్పొరేట్ బాండ్లలోనూ ఇన్వెస్ట్ చేయొచ్చు.

యాడ్ ఆన్ కార్డ్

మీ క్రెడిట్ కార్డుపై యాడ్ ఆన్ కార్డు తీసుకోగలిగే వెసులుబాటు ఉంటే.. దాన్ని మీ నాన్నకు గిఫ్ట్‌గా ఇవ్వవచ్చు. తద్వారా చిన్న మొత్తాల్లో ఖర్చుల కోసం వారు ఆ కార్డును ఉపయోగించుకునే వీలుంటుంది.

గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీ నిర్వహిస్తున్నారా..!

ఇదీ GST

దేశ ఆర్థికాభివృద్ధిలో రవాణా రంగం పాత్ర ఎంతో కీలకం. ముఖ్యంగా వస్తు రవాణా సేవలు (ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్) సరిగా లేకుంటే ఏ ప్రాంతంలో కూడా పారిశ్రామికాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి జరగదు. ఒక ఫ్యాక్టరీకి ముడి సరుకు కావాలన్నా, తయారైన వస్తువులు బయటకు పోవాలన్నా, ఒక వ్యాపారి సరుకు కొనుగోలు చేయాలన్నా, అమ్మాలన్నా లేదా ఒక రైతు పండించిన పంటను అమ్ముకోవాలన్నా రవాణా సౌకర్యం లేకుంటే ఏదీ జరగదు. ఇంత ముఖ్య పాత్ర పోషిస్తున్న 'గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్'కు సంబంధించి జీఎస్‌టీ విధివిధానాలు, పన్ను రేటు వివరాలు మీ కోసం. ఇంతకు ముందు సర్వీస్ ట్యాక్స్‌లో కానీ ఇప్పుడు జీఎస్‌టీలో కానీ వస్తు రవాణాకు సంబంధించి 'గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీ' అనే ఒక సర్వీస్ ప్రవేశపెట్టడం జరిగింది. దీనినే జీటీఏ అని అంటారు. జీఎస్‌టీలో గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ మీద విధించే పన్ను ఈ జీటీఏకు సంబంధించి ఉంటుంది. మరి జీటీఏ అంటే ఏమిటి? వస్తు రవాణా చేసే ప్రతి వాహనం జీటీఏ కిందకు వస్తుందా?

జీఎస్‌టీ పరిభాషలో చెప్పాలంటే రోడ్డు ద్వారా వస్తు రవాణా చేస్తూ కన్‌సైన్‌మెంట్ నోట్ లాంటివి ఇచ్చే వ్యక్తి లేదా సంస్థను గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీ అంటారు. మరి కన్‌సైన్‌మెంట్ నోట్ అంటే ఏమిటి? దీనికి అటుఇటుగా నిర్వచించినప్పటికీ ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించిన వ్యక్తి తన వాహనంలో రవాణా చేసే వస్తువులకు సంబంధించి ఇచ్చే రసీదు. ఇందులో వస్తువులు పంపే వ్యక్తి, స్వీకరించే వ్యక్తి, రవాణా అవుతున్న వస్తువుల వివరాలతో పాటుగా సరుకు ఎక్కడి నుంచి బయలుదేరుతుంది, ఎక్కడకు రవాణా అవుతుందనే వివరాలు ఇందులో ఉంటాయి. కన్‌సైన్‌మెంట్ నోట్‌కు ఎందుకు అంత ప్రాముఖ్యత ఉందంటే ఎప్పుడైతే ట్రాన్స్‌పోర్టర్ కన్‌సైన్‌మెంట్ నోట్ ఇస్తాడో.. ఆ వస్తువులకు సంబంధించిన పూర్తి బాధ్యత వస్తు విక్రయదారుని నుంచి ట్రాన్స్‌పోర్టర్‌కు బదిలీ అవుతుంది. ఆయా వస్తువులు గమ్యస్థానం చేరే వరకు వాటి సంరక్షణ బాధ్యత అతనిదే. కాబట్టి ఏ వాహనదారుడైతే కన్‌సైన్‌మెంట్ నోట్ ఇస్తాడో అతను మాత్రమే జీటీఏ కింద పరిగణించబడతాడు. అతను మాత్రమే జీఎస్‌టీ పరిధిలోకి వస్తాడు. అంటే రోడ్డు మీద ఉండే చిన్న వాహనాలు, ఆటో సర్వీస్‌లు జీటీఏ పరిధిలోకి రావు. ఎందుకంటే ఇవి సాధారణంగా ఎలాంటి కన్‌సైన్‌మెంట్ నోట్ ఇవ్వవు.


రాంబాబు గొండాల

మరి జీటీఏ కిందకు వచ్చే వ్యక్తి ఎంత పన్ను కట్టాలి? జీటీఏకి సంబంధించి రెండు రకాల పన్ను శ్లాబులు ఉన్నాయి. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) వాడుకుంటే 12 శాతం లేకుంటే 5 శాతం చొప్పున పన్ను కట్టాల్సి ఉంటుంది.

అయితే జీటీఏ ఈ కింది కేటగిరిలోని వ్యక్తులకు సర్వీస్ అందజేస్తే సదరు సర్వీస్‌ను రివర్స్ చార్జ్ కింద పరిగణించి ఆయా సేవలు అందుకునే వ్యక్తులు 5 శాతం చొప్పున పన్ను కట్టాల్సి ఉంటుంది. అవేమిటంటే.. ఏదేనీ ఫ్యాక్టరీ, సొసైటీ, కో-ఆపరేటివ్ సొసైటీ, జీఎస్‌టీ కింద రిజిస్టర్ అయిన వ్యక్తులు, బాడీ కార్పొరేట్, పార్ట్‌నర్‌షిప్ ఫర్మ్, క్యాజువల్ ట్యాక్సబుల్ పర్సన్ మొదలైనవి. అంటే, ఎప్పుడైతే ఒక జీటీఏ పైన తెలిపిన కేటగిరీలోని వ్యక్తులకు లేదా సంస్థలకు సరుకు రవాణా చేస్తేంటే.. ఆయా వ్యక్తులు లేదా సంస్థలు రివర్స్ చార్జ్ మెకానిజం (ఆర్‌సీఎం) కింద 5 శాతం పన్ను చెల్లించాలి. ఇలాంటి సందర్భంలో జీటీఏకి ఐటీసీ పొందే అర్హత ఉండదు. అంటే వారు కొనే లారీల మీద లేదా ఇతర సర్వీసుల మీద ఐటీసీ పొందే అర్హత కోల్పోతారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని తనంతట తానే ట్యాక్స్ కడుతూ ఐటీసీ పొందే సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించింది. కానీ పన్ను 12 శాతం చొప్పున కట్టాలి. అంటే ఒక జీటీఏ తనంత తానే ట్యాక్స్ కట్టాలంటే (ఫార్వర్డ్ ట్యాక్స్ మెకానిజం) కచ్చితంగా 12 శాతం చెల్లించాలి. ఒకసారి ఈ విధానాన్ని ఎంచుకుంటే ఆ ఆర్థిక సంవత్సరం మొత్తం అదే విధానంలో ఉండాలి.

అయితే 2022 జూలైలో దీనికి మళ్లీ సవరణ చేయటం జరిగింది. దీని ప్రకారం ఫార్వార్డ్ మెకానిజంలో రెండు రకాల ఆప్షన్స్ ఇవ్వటం జరిగింది. 5 శాతం, 12 శాతం అంటే జీటీఏ తనే ట్యాక్స్ కడుతూ ఐటీసీ పొందాలంటే 12 శాతం ఎంచుకోవాలి. ఒకవేళ 5 శాతం ఎంచుకుంటే ఐటీసీకి అర్హత ఉండదు. ఇది ఏదీ కాకుండా సర్వీస్ పొందిన వ్యక్తి పన్ను కట్టాలంటే ఆర్‌సీఎం విధానాన్ని ఎంచుకోవాలి. అప్పుడు కూడా ఐటీసీ అర్హత ఉండదు. మరి ఏ విధానం ఎంచుకున్నాడో ఎలా తెలవాలంటే.. తదుపరి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తాను ఎంచుకునే విధానానికి సంబంధించి అనెగ్జర్-V ను మార్చి 15లోపు దాఖలు చేయాల్సి ఉంటుంది. అంటే 2025-26 ఆర్థిక సంవత్సరంలో తాను ఏ పన్ను విధానాన్ని ఎంచుకుంటున్నది 2025 మార్చి 15లోపు తెలియజేయాలి. ముఖ్యంగా గుర్తు పెట్టుకోవాల్సిన విషయం ఏమిటంటే ఒకసారి ఒక విధానాన్ని ఎంచుకుంటే ఆ ఆర్థిక సంవత్సరం మొత్తం అదే విధానంలో కొనసాగాలి.

గమనిక: కేవలం అవగాహన కల్పించటం కోసం మాత్రమే ఇందులో కొన్ని ముఖ్య విషయాలను ప్రస్తావించటం జరిగింది. పూర్తి వివరాలకు సంబంధిత చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.



వ్యక్తిగత రుణం తీసుకుంటున్నారా!

ఈ నిబంధనలు తెలుసుకోండి..

ప్రస్తుత ప్రపంచంలో ఎక్కువ మంది అప్పుల అప్పారావులే. ఖర్చులు ఆదాయాన్ని మించిపోయినప్పుడు ఎవరైనా అప్పులు చేయక తప్పదు. ఆరోగ్య బీమా లేకుండా ఆరోగ్యం దెబ్బతిన్నప్పుడు, ఇంటి రిపేర్లు, లేదా ఇతర అత్యవసర ఖర్చుల కోసం అప్పులు చేయక తప్పదు. ఈ రోజుల్లో చేబదులు ఇచ్చే వాళ్లు తక్కువ. అప్పుడు వ్యక్తిగత రుణాలే గతి.

బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల (ఎన్‌బీఎఫ్‌సీ) నుంచి వ్యక్తిగత (పర్సనల్) రుణాలు తీసుకునే వారి సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతోంది. కొద్దిగా రిస్క్ ఉన్నా వడ్డీ రేటు కొద్దిగా ఎక్కువగా ఉండడంతో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు కూడా ఈ రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ప్రస్తుతం బ్యాంకు రుణాల్లో దాదాపు 36 శాతం ఈ రుణాలే. దీన్ని బట్టి బ్యాంకులు కూడా ఈ రుణాలపై ఎంత ఆసక్తితో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కాకపోతే కొన్ని అర్హతలకు లోబడి మాత్రమే బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ఈ రుణాలు ఇస్తాయి. ఆ అర్హతలు ఏమిటో తెలుసుకుందాం.

రుణ అర్హతలు: వ్యక్తిగత రుణాల మంజూరుకు ప్రతి బ్యాంకు, ఎన్‌బీఎఫ్‌సీ కొన్ని నిబంధనలు పాటిస్తుంది. ఈ అర్హతలు ఆయా సంస్థలను బట్టి వేరు వేరుగా ఉంటాయి. అయితే అన్ని సంస్థలు రుణం తీసుకునే వ్యక్తి కనీస ఆదాయం, క్రెడిట్ స్కోరు, వయసు, చేస్తున్న ఉద్యోగం, తీసుకునే రుణాన్ని ఎంత కాలంలో చెల్లిస్తాడు? అనే విషయాలను తప్పనిసరిగా చూస్తాయి. పై విషయాల ఆదారంగా వ్యక్తిగత రుణం తీసుకున్న వ్యకికి ఎంత రుణం మంజూరు చేయవచ్చు? ఆ రుణం తీసుకున్న వ్యక్తి ఆ రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించగలడా? లేదా? అనే అంశంపై బ్యాంకులు ఒక అవగాహనకు వస్తాయి. ప్రస్తుతం చాలా బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ఈ రుణాల మంజూరు ప్రక్రియను ఆన్‌లైన్ చేశాయి. ఆయా బ్యాంకుల వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీ కేవైసీ వివరాలు, కావాల్సిన ఈఎంఐ ప్లాన్ ఎంటర్ చేస్తే వ్యక్తిగత రుణ మంజూరుకు మీకు అర్హత ఉన్నదీ, లేనిదీ బ్యాంకులు వీలైనంత త్వరగా తెలియజేస్తాయి. ఈ రుణాల కనీస వడ్డీ 10.5 శాతం నుంచి ప్రారంభమవుతుంది.

ప్రధాన అర్హతలు

- 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలి
- కనీస క్రెడిట్ స్కోర్ 700 పైన ఉండాలి
- ఉంటున్న నగరాన్ని బట్టి కనీస నెలవారీ ఆదాయం
- ఎన్నాళ్ల నుంచి ఆయా సంస్థల్లో పని చేస్తున్నారు
- స్వయం ఉపాధా లేక ఉద్యోగమా?
- ఇతర రుణాల చెల్లింపు భారమేమైనా ఉందా లేదా అనే అంశం

తెలుసుకోవడం ఎలా?

వ్యక్తిగత రుణాలకు మనకు అర్హత ఉందా? లేదా? అనే విషయం తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఇందుకు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో అనేక ఫ్రీ టూల్స్ ఉన్నాయి. ఆ వెబ్‌సైట్లలోకి లాగిన్ అయి మీ వయసు, ఆదాయం, ఉద్యోగం, ఇప్పటికే ఉన్న అప్పుల వంటి వివరాలు నమోదు చేస్తే చాలు. మీరు ఎంత వ్యక్తిగత రుణానికి అర్హులో వెంటనే తెలిసిపోతుంది.

స్పోర్ట్స్

ఒలింపిక్ చాంపియన్‌కు ఆర్య జోడీ షాక్

వరల్డ్‌కప్‌లో స్వర్ణం కైవసం



మ్యూనిచ్: ఒలింపిక్ చాంపియన్‌కు షాకిచ్చిన భారత షూటింగ్ జోడీ ఆర్య బోర్స్-అర్జున్ బబుతా స్వర్ణాన్ని కైవసం చేసుకొంది. ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్‌కప్‌లో శనివారం జరిగిన 10 మీ ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ ఈవెంట్ స్వర్ణ పోరులో ఆర్య-అర్జున్ జంట 17-7తో చైనాకు చెందిన వరల్డ్ చాంపియన్ ద్వయం జీఫీ వాంగ్-లిహావో షెంగ్‌ను చిత్తు చేసింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో అర్జున్ (317.7 పాయింట్లు), ఆర్య (317.5)లు మొత్తం 635.2 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలవగా.. షెంగ్-వాంగ్ జంట 635.9 పాయింట్లతో అగ్రస్థానాన్ని సొంతం చేసుకొన్నారు.

రెండు దశలలో రంజీట్రోఫీ

దేశవాళీ టోర్నీలో మార్పులు

న్యూఢిల్లీ: ఈసారి రంజీ ట్రోఫీ (2025-26) అక్టోబరు 15 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు రెండు దశలలో జరగనుంది. ఈమేరకు శనివారం జరిగిన బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్ణయించింది. అలాగే ఈ సీజన్ రంజీట్రోఫీలో మార్పులు కూడా చోటు చేసుకోనున్నాయి. వచ్చే సీజన్‌నుంచి ప్లేట్‌గ్రూపు నుంచి ఎలీట్‌కు ఒక్కోజట్టు మాత్రమే పదోన్నతి, రెలిగేషన్ అవనున్నాయి. రంజీ తొలి దశ అక్టోబరు 15 నుంచి నవంబరు 19 వరకు, రెండో దశ జనవరి 22 నుంచి ఫిబ్రవరి ఒకటి వరకు నిర్వహిస్తారు. నాకౌట్ ఫిబ్రవరి 6 నుంచి 28 వరకు జరుగుతుంది. దులీప్ ట్రోఫీని ఆగస్టు 28 నుంచి సెప్టెంబరు 15 వరకు నిర్వహిస్తారు. ఇరానీ కప్ అక్టోబరు ఒకటి నుంచి 5 వరకు జరుగుతుంది. ముస్తాక్ అలీ టోర్నీలో సూపర్ లీగ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. అలాగే ప్లేట్ గ్రూప్‌నూ పునఃపవేశపెడుతున్నారు.

హైదరాబాద్, విశాఖలో కివీస్ మ్యాచ్‌లు!

వచ్చే ఏడాది జనవరిలో మూడు వన్డేలు, ఐదు టీ20లలో భారత్-న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. జనవరి 11 నుంచి 31 వరకు సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో భాగంగా జనవరి 11న జరిగే తొలి వన్డేకు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనున్నట్టు తెలిసింది. రెండో వన్డే రాజ్‌కోట్ (జనవరి 14), మూడో వన్డే ఇండోర్ (జనవరి 18), తొలి టీ 20 నాగ్‌పూర్ (జనవరి 21), రెండో టీ20 రాంచి (జనవరి 23), మూడో టీ20 గువాహటి (జనవరి 25), నాలుగో టీ 20 విశాఖపట్నం (జనవరి 28), ఐదో టీ20 తిరువనంతపురం (జనవరి 31)లో జరగనున్నట్టు సమాచారం.

ప్రణతికి కాంస్యం

ఆసియా జిమ్నాస్టిక్స్



న్యూఢిల్లీ: భారత్‌కు చెందిన ప్రణతి నాయక్ ఆసియా సీనియర్ మహిళల ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప్ వాల్ట్ విభాగంలో కాంస్యం సాధించింది. దక్షిణకొరియాలోని జెచియాన్‌లో శనివారం జరిగిన ఫైనల్లో 30 ఏళ్ల ప్రణతి 13.466 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానం దక్కించుకుంది. యిహాన్ ఝూంగ్ (చైనా, 13.650) స్వర్ణం, థీ క్విన్ (వియత్నాం, 13.583) రజతం నెగ్గారు. భారత్‌కే చెందిన ప్రొతిష్ట సమంత (13.016) నాలుగో స్థానంలో నిలిచింది. ఈ ప్రదర్శనతో ఆసియా స్థాయి పోటీలలో 3 పతకాలు అందుకున్న భారత జిమ్నాస్ట్‌గా ప్రణతి రికార్డుకెక్కింది. దీంతో దీపా కర్మాకర్ (రెండు పతకాలు)ను అధిగమించింది. 2019, 2022 ఆసియా చాంపియన్‌షిప్స్‌లో ప్రణతి కాంస్యాలు నెగ్గింది.

ఢిల్లీ చెస్ విజేత అభిజిత్



న్యూఢిల్లీ: ఢిల్లీ ఓపెన్ చెస్ టైటిల్‌ను భారత జీఎం అభిజిత్ గుప్తా (8.5 పాయింట్లు) సొంతం చేసుకున్నాడు. 9వ రౌండ్‌లో మిహాయిల్ (బెలారస్)పై కీలక విజయం సాధించిన అభిజిత్.. ఇంటర్నేషనల్ మాస్టర్ అరోనిక్ ఘోష్‌తో చివరి రౌండ్‌ను డ్రా చేసుకున్నాడు. నికీ టెన్కో (బెలారస్) రెండో, భారత గ్రాండ్‌మాస్టర్ దీప్తాయన్ ఘోష్ మూడో స్థానంలో నిలిచారు.

'బన్నీ హోప్స్' క్యాచ్‌లు కుదరవు..

దుబాయ్: బౌండరీల దగ్గర పట్టే 'బన్నీ హోప్స్' క్యాచ్‌ల విషయంలో మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ (ఎంసీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. క్యాచ్ విషయంలో ఫీల్డర్ నియంత్రణ కోల్పోయే అవకాశం ఉంటే మైదానంలో ఉన్నప్పుడే బంతిని పైకి విసిరి.. లైన్ దాటి తిరిగి లోనికి వచ్చే అందుకోవాల్సి ఉంటుంది. అంటే బౌండరీ బయట బంతిని పలుమార్లు ఎగర వేయడం కుదరదు. ఈనెల నుంచే కొత్త రూల్ ఐసీసీ ప్లేయింగ్ కండిషన్‌లో భాగం కానుండగా.. వచ్చే ఏడాది అక్టోబరు నుంచి ఎంసీసీ రూల్ ఆఫ్ లాలో అధికారికంగా చేరుస్తారు. మరోవైపు వన్డేల్లో రెండు కొత్తబంతుల నిబంధనల్లో మార్పు, కంకషన్ సబ్‌స్టిట్యూట్ ప్రొటోకాల్‌ను ఐసీసీ ఆమోదించింది.

సఫారీలు సాధించారు

27 ఏళ్ల తర్వాత తొలి ఐసీసీ టైటిల్ సొంతం

వరల్డ్ టెస్టు చాంపియన్‌గా దక్షిణాఫ్రికా

ఫైనల్లో ఆసీస్‌పై ఘన విజయం

ఏళ్లు కాదు.. దశాబ్దాలపాటు ఎదురుచూసిన తరుణమిది. తమ శక్తి యుక్తులన్నీ ధారపోసి పోరాడినా ఐసీసీ టోర్నీల్లో నిరాశగా వెనుదిరగడమే చూసిన దక్షిణాఫ్రికా ఇప్పుడు సగర్వంగా 'గద' ఎత్తుకుంది. ఒత్తిడికి చిత్తయ్యే జట్టంటూ.. చోకర్స్‌గా ముద్ర వేసి క్రీడాలోకం పరిహసించినా.. క్రికెట్ పుట్టినిల్లుగా భావించే లార్డ్స్‌లోనే 'ఇదిగో ఇదీ మా సత్తా' అంటూ వరల్డ్ టెస్టు చాంపియన్స్ హోదాలో పోడియంపై నిలిచింది. బలమైన ప్రత్యర్థి ఆసీస్ బౌలర్ల ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో విలవిల్లాడిన బ్యాటర్లు లక్ష్య ఛేదనలో మాత్రం తెగించి నిలబడ్డారు. శతక వీరుడు మార్‌క్రమ్‌తో పాటు చీలమండ గాయం ఇబ్బందిపెట్టినా గెలుపు కోసం కెప్టెన్ బవుమా క్రీజులో నిలిచిన తీరుకు వహ్వా.. అనాల్సిందే. దీంతో 27 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నీల్లో సఫారీలు విజేతలయ్యారు.



ప్రైజ్‌మనీ

దక్షిణాఫ్రికాకు - రూ. 31.05 కోట్లు

ఆస్ట్రేలియాకు - రూ. 18.63 కోట్లు

సంక్షిప్త స్కోర్లు

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 212; **దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్:** 138 ఆలౌట్; **ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్:** 207 ఆలౌట్ (స్టార్క్ 58 నాటౌట్, క్యారీ 43, లబుషేన్ 22; ఎన్‌గిడి 3/38, రబాడ 4/59); **దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్:** 282/5 (మార్‌క్రమ్ 136, బవుమా 66; బెడింగమ్ 21; స్టార్క్ 3/66).

2 లార్డ్స్ మైదానంలో రెండో అత్యధిక ఛేదన (282)ను సాధించిన జట్టుగా సౌతాఫ్రికా. 1984లో ఇంగ్లండ్‌పై 342 పరుగుల ఛేదనతో విండీస్ టాప్‌లో ఉంది.

3 డబ్ల్యూటీసీలో వరుసగా మూడో సీజన్‌లోనూ కొత్త విజేత రావడం విశేషం. గతంలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా చాంపియన్స్‌గా నిలిచాయి.

దక్షిణాఫ్రికా ఆడిన ఐసీసీ ఫైనల్స్

టోర్నీ	ఏడాది	ప్రత్యర్థి
నాకౌట్ ట్రోఫీ	1998	విండీస్‌పై గెలుపు
మహిళల టీ20 వరల్డ్‌కప్	2023	ఆసీస్ చేతిలో ఓటమి
పురుషుల టీ20 వరల్డ్‌కప్	2024	భారత్ చేతిలో ఓటమి
మహిళల టీ20 వరల్డ్‌కప్	2024	కివీస్ చేతిలో ఓటమి
వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్	2025	ఆసీస్‌పై విజయం

లండన్: రెండేళ్ల పాటు అద్భుత విజయాలతో సాగిన దక్షిణాఫ్రికా ప్రయాణం.. ప్రతిష్ఠాత్మక వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడంతో ముగిసింది. శనివారం డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించిన బవుమా సేన ఐసీసీ టెస్టు గదను సగర్వంగా అందుకుంది. అలాగే ఈ జట్టుకిది వరుసగా ఎనిమిదో టెస్టు విజయం కాగా.. 1998లో నాకౌట్ ట్రోఫీ తర్వాత రెండో ఐసీసీ టోర్నీ విజయం కావడం విశేషం. అటు ఇప్పటికే పది ఐసీసీ టైటిళ్లను ఖాతాలో వేసుకున్న ఆసీస్ రెండోసారి డబ్ల్యూటీసీ టైటిల్‌పై ఆశలు పెట్టుకున్నా నిరాశే ఎదురైంది. 2010 (టీ20 వరల్డ్‌కప్) తర్వాత కంగారూలు ఓ ఐసీసీ టోర్నీ ఫైనల్లో ఓడడం ఇదే తొలిసారి. నాలుగో రోజు కేవలం విజయానికి 69 పరుగుల దూరంలో నిలిచిన సఫారీలు తమ రెండో ఇన్నింగ్స్‌లో 282/5 స్కోరు సాధించారు. మార్‌క్రమ్ (136), బవుమా (66) గెలుపులో కీలక పాత్ర పోషించారు. స్టార్క్‌కు మూడు వికెట్లు దక్కాయి. అంతకు ముందు ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 212, సౌతాఫ్రికా 138 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో 207 పరుగులు సాధించిన ఆసీస్ ప్రత్యర్థి ముందు 282 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. **ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా మార్‌క్రమ్** నిలిచాడు.

తొలి సెషన్‌లోనే..: నాలుగో రోజు 213/2 ఓవర్‌నైట్ స్కోరుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన సౌతాఫ్రికా గెలుపునకు మరో 69 పరుగులే చేయాల్సివుంది. ఆసీస్ బౌలర్లు సఫారీలపై ఒత్తిడి పెంచేందుకు స్టంప్స్‌ను లక్ష్యంగా చేసుకుని బంతులు విసిరారు. వికెట్ల కోసం ఆసీస్ తమకున్న మూడు రివ్యూలను కూడా వాడేసుకుంది. కొత్త బంతిని సైతం తీసుకున్నా.. మొక్కవోని ఏకాగ్రతతో బ్యాటర్లు క్రీజులో నిలిచారు. తొలి సెషన్‌లో కేవలం మూడు బౌండరీలు మాత్రమే వచ్చాయి. అయితే మూడో ఓవర్‌లోనే కెప్టెన్ బవుమాను కమిన్స్ దెబ్బతీయడంతో మూడో వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కానీ మార్‌క్రమ్ వారికి అడ్డుగా నిలిచాడు. స్టబ్స్ (8)తో కలిసి నాలుగో వికెట్‌కు 24.. బెడింగమ్ (21 నాటౌట్)తో కలిసి ఐదో వికెట్‌కు 35 పరుగులు జోడించాడు. గెలుపునకు మరో 6 పరుగుల దూరంలో అతడి 6 గంటల 23 నిమిషాల సుదీర్ఘ పోరాటానికి పేసర్ హాజెల్‌వుడ్ తెరదించాడు. మార్‌క్రమ్‌కు ఇరు జట్ల ఆటగాళ్లతో పాటు లార్డ్స్ ప్రేక్షకులు లేచి నిలబడి చప్పట్లతో అభినందనలు తెలిపారు. చివరకు 84వ ఓవర్‌లో స్టార్క్ వైడ్ ఫుల్‌టాస్‌ను కవర్ పాయింట్ వైపు వెరెయిన్ (4 నాటౌట్) సింగిల్ తీయడంతో దక్షిణాఫ్రికా అంతులేని సంబరాల్లో మునిగింది.

4 ఐసీసీ టోర్నమెంట్ ఫైనల్స్‌లో ఆసీస్ ఓడడం ఇది నాలుగోసారి.

సరికొత్త అధ్యాయం


మార్‌క్రమ్

ఎన్నాళ్ల నిరీక్షణ.. ఎన్నేళ్ల నిర్వేదన..! కీలక నాకౌట్ మ్యాచ్‌ల్లో ఓటములతో అభిమానుల కలలు కల్లలు కావడం.. జట్టు నైరాశ్యంలో మునిగిపోవడం. మొత్తంగా వెరసి 'అన్ లక్కీ' అనే ట్యాగ్‌ను సొంతం చేసుకొన్న జట్టు దక్షిణాఫ్రికా. చోకర్స్ (కీలక మ్యాచ్‌ల్లో ఒత్తిడికి చిత్తయ్యే జట్టు)గా ముద్ర వేసుకొన్న సఫారీలు ఇప్పుడు చాంపియన్లుగా నిలిచారు.

దిగ్గజాల వల్ల కానిది..: ఏబీ డివిలియర్స్, గ్రేమ్ స్మిత్, గ్యారీ కిర్‌స్టెన్, అలెన్ డొనాల్డ్, జాక్ కలిస్ లాంటి దిగ్గజ ఆటగాళ్లు జట్టు కోసం ఎంతో శ్రమించారు. వీరందరి కృషితో జట్టు మెరుగుపడినా.. ఐసీసీ ట్రోఫీ మాత్రం అందని ద్రాక్షే అయింది. ఎట్టకేలకు మార్‌క్రమ్, బవుమా అద్భుత పోరాటంతో సౌతాఫ్రికా క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు.

ఓటములను దిగమింగుకొని..: నాకౌట్స్‌లో నిరాశ.. సఫారీలకు 1992 నుంచి వెంటాడుతోంది. ఆ వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్‌తో సెమీస్ మ్యాచ్‌లో వరుణుడి రూపంలో షాక్ తగిలింది. 1999 వరల్డ్‌కప్‌లో ఆస్ట్రేలియాతో సెమీస్ మ్యాచ్ టై కావడం అనేది ఎప్పటికీ గుండెల్లో ముల్లులాంటిదే. గతేడాది జూన్ 29న జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్లో భారత్ చేతిలో ఓడిన దక్షిణాఫ్రికా.. ఏడాది తిరిగే సరికి 'జూన్ 14'ను సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజుగా మార్చుకొంది. కెరీర్ చివర్లో ఉన్న రబాడ.. ఫైనల్ మ్యాచ్‌లో కంగారూల పనిబట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైన మార్ క్రమ్.. భారీ శతకంతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. వీరిద్దరి పోరాట స్ఫూర్తితో సౌతాఫ్రికా అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది.

(ఆంధ్రజ్యోతి క్రీడా విభాగం)